
ఆంధ్రజ్యోతి



తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
ఆదివారం 9 జూన్ 2024 | 5

పేరవరంలో రామ్‌చరణ్ సినిమా సందడి 6
పూర్తయిన దొంకరాయి పవర్ కెనాల్ పనులు

ఖర్చు చేశారా.. నొక్కేశారా!

- ఒక్కొక్క పోలింగ్ బూత్‌కు రూ.8 వేలు
- ఎన్నికల కమిషన్ విడుదల చేసిందిదే
- అదనంగా రూ.10 వేలు ఖర్చయిందట
- పంచాయతీల వారీగా బిల్లులు
- రాజమహేంద్రవరం రూరల్‌లో ఇదీ సీన్

రాజమహేంద్రవరం రూరల్, జూన్ 8 : ఎక్కడైనా నొక్కేయ్.. అవకాశం వస్తే దోచెయ్.. వైసీపీ పాలనలో ఇదీ అధికారుల తీరు.. నేటికీ ఆ తీరు మార్చుకోలేదు. సాధారణంగా ఎన్నికలకు సంబంధించిన ఖర్చులు ఎలక్షన్ కమిషన్ విడుదల చేస్తుంది. నిబంధనలకు అనుగుణంగా సంబంధిత కమిటీకి దేనికి ఎంత ఖర్చవుతుందన్న దానిపై నివేదిక విడుదల చేస్తారు. దీనిలో భాగంగా రూరల్ నియోజకవర్గం పరిధిలో ఎన్నికల రోజు పోలింగ్ నిమిత్తం అయిన ఖర్చుకు పోలింగ్ బూత్ అధికారులు, సిబ్బంది భోజన, వసతి, టెంట్లకు ఒక్కొక్క పోలింగ్ బూత్‌కు రూ.8 వేలు చొప్పున ఆయా ఏఈఆర్వోల ద్వారా గ్రామ కార్యదర్శులకు పంపిణీ చేశారు. దీనిలో రూ.వెయ్యి బీఎల్‌వోలకు ఇవ్వాలంటూ పీవో గ్రూప్ మెసేజ్ పంపారు. ఇక్కడి వరకు బాగానే ఉంది. అయితే ఒక్కొక్క బూత్‌కు ఎలక్షన్ కమిషన్ పంపిణీ చేసిన సొమ్ములు సరిపోలేంటూ పంచాయతీల నుంచి ఒక్కొక్క బూత్‌కు మరొక రూ. 8 వేల నుంచి రూ.10 వేల వరకు పంచాయతీ నిధుల నుంచి అదనంగా ఖర్చులు చూపించి బిల్లులు తీసుకుంటున్నట్టు తెలిసింది. ఆదే విషయాన్ని పరోక్షంగా ఆయా పంచాయతీ అధికారులే చెబుతున్నారు. పోలింగ్ రోజున పోలింగ్ అధికారులు, సిబ్బందికి ఏ లోటు రాకుండా చూడాలంటూ ఉన్నతాధికారులు చేటభారతం అంత మెనూ ఇచ్చి సమావేశాలు పెట్టి ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఖర్చు పెట్టాల్సి వచ్చిందని కొంతమంది కార్యదర్శులు చెబుతూ తలలు పట్టుకుంటున్నారు. రూరల్ నియోజకవర్గం పరిధి రాజమహేంద్రవరం రూరల్, కడియం, నగరం పరిధిలో 243 బూత్‌లు ఉన్నాయి. రూరల్ మండల పరిధిలో 10 గ్రామాలతో పాటు కడియం మండల పరిధిలో వేమగిరి, నగరపాలక సంస్థలో వార్డులకు ప్రత్యేకాధికారులు కావడంతో ప్రజాధనాన్ని పక్కదారి పట్టించారని పలువురు విమర్శిస్తున్నారు. జిల్లాలో ఈ ఒక్క నియోజకవర్గంలోనే ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిధులు ఎందుకు సరిపోలేదని ప్రశ్నిస్తున్నారు.

పోలింగ్ బూత్‌ల నిర్వహణ ఖర్చు పెరిగింది..

ఒక్కొక్క బూత్ నిర్వహణకు మొదటగా రూ.3 వేలు మాత్రమే మంజూరు చేశారు. నిర్వహణ ఖర్చు సరిపోదంటూ పీవోను అడిగిన మీదట మరో రూ.5 వేలు మంజూరు చేశారు. ఆపై డిమాండ్ చేసి అడిగేందుకు ధైర్యం సరిపోలేదు. అయితే నిర్వహణ ఖర్చు ఎలక్షన్ కమిషన్ ద్వారా మంజూరైన సొమ్ముల కంటే అధికంగా ఖర్చుచేసినట్టు ముఖావంగా చెప్పారు.

- శ్రీనివాసరావు,రూరల్ ఏఈఆర్‌వో



అక్షర సూరీడుకి..అశ్రునివాళి..

ప్రతి రోజూ ఈనాడు అంటూ పలకరించే అక్షరసూరీడు ఇకలేడు.. ఇక సెలవంటూ తిరిగిరాని లోకాలకు తరలిపోయాడు.. అందరినీ శోక సంద్రంలో ముంచేశాడు.. ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు.. ఈ వార్త జిల్లా వ్యాప్తంగా దావానంలా వ్యాపించడంతో అటు నాయకులు.. ఇటు సాధారణ ప్రజానీకం దిగ్భ్రాంతి చెందారు. ఎమ్మెల్యే విజేతలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, ముప్పిడి వెంకటేశ్వరరావు, పారిశ్రామికవేత్త పెండ్యాల అచ్చిబాబు తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

కేంద్ర కేబినెట్‌లో పురందేశ్వరి?



- బీజేపీ వర్గాల్లో విస్తృత ప్రచారం
- రెండు రోజులుగా ఢిల్లీలోనే ఆమె
- బయలుదేరి వెళ్లిన నేతలు
- నాయకుల బసకు ఏర్పాట్లు
- జిల్లా వాసుల ఎదురుచూపులు
- నేడు మోదీ ప్రమాణస్వీకారం


(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

ఎన్‌టీఆర్ కుమార్తె.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు.. రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి పురందేశ్వరి విజయం సాధిస్తే కేంద్ర మంత్రి పదవి ఖాయమని ఆంధ్రజ్యోతి ముందే చెప్పింది..ప్రస్తుతం అదే జరుగుతోంది. రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరికి కేంద్ర కేబినెట్‌లో బెర్త్ ఖాయమైనట్టు పార్టీ వర్గాల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఆదివారం రాత్రి 7 గంటల తర్వాత ప్రధానమంత్రిగా మోదీ ప్రమాణస్వీకారం చేయనున్నారు.తర్వాత మంత్రులు ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ సమయంలోపు శాఖల కేటాయింపు జరిగే అవకాశం ఉంది. ఆమెకు కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ కానీ, పెట్రోలియం శాఖ గానీ వచ్చే అవకాశం ఉన్నట్టు ప్రచారం జరుగుతుంది. పురందేశ్వరి భర్త దగ్గుబాటి వెంకటేశ్వరరావు శనివారం మధ్యాహ్నం రాజమహేంద్రవరం నుంచి బయలుదేరి వెళ్లారు. కానీ ఇక్కడ ఆమెకు మంత్రి పదవి విషయమై అధికారికంగా ఎవరూ ధ్రువీకరించలేదు.ఇదిలా ఉండగా పురందేశ్వరి పిలుపు మేరకు రాష్ట్రం నలుమూలల నుంచి, జిల్లా నుంచి అనేక మంది నాయకులు ఢిల్లీ వెళ్లినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రెండు రోజులుగా ఆమె ఢిల్లీలోనే ఉన్న సంగతి తెలిసిందే. రాష్ట్రం వెళ్లిన నేతల బసకు వీలుగా ఢిల్లీలోని వివిధ హోటళ్లలో రూమ్‌లు కూడా బుక్ చేశారు. రాజమండ్రి లోక్‌సభ చరిత్రలో ఇంతవరకూ ఎవరికీ రానంత మెజార్టీ ఆమెకు లభించిన సంగతి తెలిసిందే. ఏకంగా 2,39,139 ఓట్ల మెజార్టీ లభించింది.పైగా ఆమె ఎన్టీఆర్ కూతురు కావడంతో ప్రజల్లో అభిమానం పెరిగింది. జిల్లా ప్రజలంతా ఆమెకు మంత్రి పదవి వస్తుందనే ధీమాతో ఉన్నారు. ఆమె ద్వారా చారిత్రక రాజమహేంద్రవరం అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నారు.

పౌల్ట్రీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా కోమట్లపల్లి 6

ఫ్యాన్ కింద.. లెగండి!?

నామినేటెడ్ పదవులు రద్దు





రాజీవ్ కృష్ణ | ఎం. షర్మిళారెడ్డి | చందన నాగేశ్వర్ | రౌతు సూర్యప్రకాశరావు

- నామినేటెడ్ పదవులపై సీఎస్ నీరబ్ కుమార్ ఉత్తర్వులు
- రాజీనామాల బాట పడుతున్న వైసీపీ నాయకులు
- దేవాలయ కమిటీలు..సొసైటీలు..కార్పొరేషన్లు అన్నీ రద్దు
- రాజీనామాలు సమర్పించిన చందన, రాజీవ్‌కృష్ణ?
- అదే బాటలో రౌతు, షర్మిళారెడ్డి..మరికొందరు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

అధికారం మారింది.. నిన్నటి వరకూ వైసీపీ రాజ్యం.. నేడు కూటమి రాజ్యం.. ఎవరు అధికారంలో ఉంటే ఆయా పార్టీ నేతలకు నామినేటెడ్ పదవులు కట్టబెడతారు.. అధికారం మారిందా నామినేటెడ్ పదవులూ గోవిందా.. ప్రస్తుతం కూటమి అధికారంలోకి రావడంతో నామినేటెడ్ పదవులను రద్దు చేస్తూ జీవో విడుదలైంది.ఈ నేపథ్యంలో వైసీపీ నేతలు నామినేటెడ్ పదవులకు రాజీనామాలు చేస్తున్నారు. అయితే కొందరు మాత్రం వేచిచూస్తున్నారు. అవకాశం ఉంటే గోడ దూకేయవచ్చనే దిశగా ప్రయత్నాలు ఆరంభించారు. దీంతో రాజకీయం రసవత్తరంగా మారింది.

నామినేటెడ్ పదవులన్నీ రద్దు..

జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో నామినేటెడ్ పదవుల్లో ఉన్న నేతలకు పొమ్మనకుండా పొగబెట్టే పనిలో కూటమి నేతలు ఉన్నారు. గత కొన్నేళ్లుగా మార్కెట్ కమిటీ ఛైర్మన్లు, ఆయా నియోజకవర్గాల పరిధిలోని దేవస్థానాలు, సత్రాల ఛైర్మన్లు, వివిధ కమిటీల్లో కీలక పదవుల్లో ఉన్న నేతలకు సహాయ నిరాకరణ కొనసాగించాల్సిందిగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు మౌఖిక ఆదేశాలు ఇస్తున్నారు. దీంతో జిల్లా వ్యాప్తంగా నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారికి అధికారులు సహకారమందించే పరిస్థితులు లేవు. ఈ నెల 12వ తేదీన చంద్రబాబునాయుడు కూటమి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత అధికారికంగా పాలకపక్షాలన్నింటినీ రద్దుచేసే అవకాశం ఉంది. ఇప్పటికే అన్ని కార్పొరేషన్లు, ఇతర సంస్థలకు సంబంధించి నామినేటెడ్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, సభ్యుల రాజీనామాలను తీసుకోవాలని వెంటనే వాటిని ఆమోదించాలని అన్ని శాఖల కార్యదర్శులకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్‌ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. కొందరు ఆవేశ పూరితంగా ఆయా ప్రాంతాల్లో పనిచేస్తున్న మార్కెట్ కమిటీ ఛైర్మన్లు, దేవస్థానాల పాలకమండళ్ల హయాంలో జరిగిన అక్రమాలపై కూడా విచారణలు జరపాలని ఎమ్మెల్యేలపై ఒత్తిళ్లు పెంచుతున్నారు.

రాజీనామాల బాటలో నేతలు..

వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో నియమించిన ఛైర్మన్ పదవులకు, సభ్యులకు త్వరలోనే ప్రభుత్వం మంగళం పాడనుంది. జిల్లాలో ప్రధాన పదవులు రెండు ఉన్నాయి. జిల్లాలో వందల సంఖ్యలో నామినేటెడ్ పదవులున్నాయి.పలు కార్పొరేషన్ ఛైర్మన్, డైరెక్టర్ల పదవులు.. రాష్ట్ర బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్మన్, ఏపీ హౌసింగ్ ఛైర్మన్, రుడా ఛైర్మన్ తదితర పదవులు ఉన్నాయి. రాష్ట్ర బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఉన్న ప్రముఖ వస్త్ర వ్యాపారి చందన నాగేశ్వర్ శనివారం రాజీనామా చేశారు. ఆయన ఎప్పటి నుంచో రాజీనామా చేయాలని చూస్తున్న సంగతి తెలిసిందే. మొదట రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఇస్తామని చెప్పి ఆయన చేత రూ.కోట్లు ఖర్చు పెట్టించారు. చివరకు ఆయనను పక్కన పెట్టి మంత్రి వేణుకు టికెట్ ఇవ్వడంతో ఆయన చాలా రోజుల నుంచి మౌనంగా ఉంటున్నారు.మొదట ఆయనకు స్మార్ట్‌సిటీ ఛైర్మన్ పదవి కూడా ఇచ్చారు. కానీ అసలు ఇక్కడ స్మార్ట్ సిటీ లేకుండా ఆయనకు పదవి ఇవ్వడం పట్ల పెదవి విరిచారు. తర్వాత దానిని వదిలేశారు. గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్మన్ పదవి ఇచ్చినా ఒరిగిందేమీ లేదు. దీంతో ఎన్నికల ముందు నుంచి ఈ పదవి పట్ల ఆయన అయిష్టంగానే ఉన్నారు.ఎన్నికల్లో వైసీపీ ఘోరంగా ఓడిపోవడంతో ఆయన ఈ పదవికి రాజీనామా చేశారు. మరో ముఖ్యమైన పదవి రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (రుడా) ఛైర్మన్ పదవి. ప్రస్తుతం రుడా ఛైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సీనియర్‌నేత, ప్రముఖ వ్యాపారి రౌతు సూర్యప్రకాశరావు వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఆయన కూడా రాజీనామా పత్రాన్ని సిద్ధం చేసుకున్నారు. సోమవారం స్వయంగా రుడా అధికారులను కలిసి రాజీనామా సమర్పించనున్నారు. ప్రభుత్వ సలహాదారుగా కొవ్వూరుకు చెందిన ప్రముఖుడు రాజీవ్‌కృష్ణ వ్యవహరించారు. ఆయన కూడా ముందుగానే రాజీనామా సమర్పించినట్టు సమాచారం. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా షర్మిళారెడ్డి ఉన్నారు. ఆమె రాజీనామా చేయవలసి ఉంది. జిల్లాలో దేవస్థాన కమిటీలు చాలా ఉన్నాయి. వారు రాజీనామా బాటలో ఉన్నారు. ప్రధానంగా నిడదవోలు కోట సత్తెమ్మ ఆలయం ఉంది. ఈ ఆలయానికి వంశపారంపర్య ధర్మకర్త ఛైర్మన్‌గా కొనసాగుతారు.అయితే 8 మంది ధర్మకర్తల మండలి సభ్యులను మాత్రం ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే వారినే నియమిస్తారు. ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో ఆ ధర్మకర్తల మండలి సభ్యుల పదవీకాలం ముగిసినట్టే. ఇక జిల్లాలో దేవాలయాల్లో ఉన్న ఛైర్మన్‌లు, ధర్మకర్తల మండలి సభ్యుల పదవులన్నీ రద్దయినట్టే. మార్కెట్ కమిటీల పదవీకాలం ముగిసింది. జీవకారుణ్య సంఘం ఛైర్మన్ పదవికి బర్రె కొండబాబు రాజీనామా చేశారు. ఇంకా కొందరు చేయవలసి ఉంది. వివిధ బీసీ సంఘాల కార్పొరేషన్ ఛైర్మన్లు ఉన్నారు. వారు కూడా రాజీ నామా చేయవలసి ఉంది. వీరంతా రాజీనామా చేసిన తర్వాత ఈ పదవుల్లో కూటమి నేతలను భర్తీ చేస్తారు. జిల్లాలో రుడా ఛైర్మన్ పదవి చాలా కీలకమైనది. దీనిపై ఇప్పటికీ చాలా మంది దృష్టి పెట్టారు.

కూటమి ఎమ్మెల్యే విజేతలు జనం బాట పడుతున్నారు.. ఎన్నికల్లో భాగంగా తమ తమ నియోజకవర్గాల్లో గుర్తించిన సమస్యల పరిష్కారంపై దృష్టిపెడుతున్నారు. దీనిలో భాగంగా శనివారం రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే విజేత ఆదిరెడ్డి శ్రీనివాస్ మునిసిపల్ అధికారులకు.. నిడదవోలు ఎమ్మెల్యే విజేత కందుల దుర్గేష్ వైద్యులకు పలు సూచనలు చేశారు.



11వ డివిజన్‌లో డ్రెయినేజీలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

సీజన్ సమస్యల్లేకుండా చూడండి : వాసు

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 8 : వచ్చేది వర్షాకాలం.. సీజన్‌లో నగర ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఎమ్మెల్యే విజేత ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆదేశించారు. రాజమహేంద్రవరం 11వ డివిజన్‌లో శనివారం ఆయన కార్పొరేషన్ అధికారులతో కలిసి డ్రైనేజీలను పరిశీలించారు. సమస్యలను తెలుసుకున్నారు. సమస్యలకు సత్వర పరిష్కారం చూపించాలని నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ముంపు, మురుగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన సిల్టును వెంటనే తీయించాలన్నారు. మిగిలిన పెండింగ్ పనులు స్వత్వరమే పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట అంకం గోపి, డివిజన్ ఇన్‌చార్జి కంటిపూడి రాజేంద్రప్రసాద్,అడబాల రాజా, రేగేటి సూరిబాబు, జాజుల గోవిందరాజులు, తోట కిరణ్, సత్యవేణి, రేలంగి శ్యామ్, గరికి రామారావు,నున్న నాగమణి, దేవి,బద్రి ,కేబుల్ ప్రభాకర్, కోర్పు రామారావు, భవానీ, బాబూరావు ఉన్నారు.



వైద్యుడితో మాట్లాడుతున్న దుర్గేష్

24 గంటలూ వైద్యం అందించండి : దుర్గేష్

నిడదవోలు, జూన్ 8 : ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలని ఎమ్మెల్యే విజేత కందుల దుర్గేష్ అన్నారు. నిడదవోలు పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆసుపత్రిలో ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలందాలన్నారు. వంద పడకల ఆసుపత్రి ప్రతిపాదనలకు సంబంధించి జరగాల్సిన పనులపై పూర్తి నివేదిక అందిస్తే వాటిని వేగవంతం చేయిస్తానన్నారు.వైద్యసేవలు 24 గంటలు ప్రజలకు అందాలన్నారు.ఆసుపత్రిలోని విభాగాలను పరిశీలించారు. ఆయన వెంట కొమ్మిన వెంకటేశ్వరరావు,తోపరాల కళ్యాణ చక్రవర్తి, వెలగన సూర్యారావు ఉన్నారు.

సీతానగరంలో పలువురు రాజీనామా

సీతానగరం, జూన్ 8 : రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి సీతానగరం గ్రామానికి చెందిన పెదపాటి రమేష్ బాబు (డాక్టరుబాబు) రాజీనామా చేశారు. సీతానగరం వ్యవసాయ సహకార సంఘంలోని త్రిసభ్య కమిటీలోని ఛైర్మన్ మట్ట వీరభోగ వసంతరావు, సభ్యులు మట్ట సుబ్బారావు, సిరికి వెంకట రమణ, రాపాక వ్యవసాయ పరపతి సంఘంలో ఛైర్మన్ పిచ్చుకల రవికుమార్, ముత్యాల సత్తిబాబు, మాగంటి హరిబాబు, చినకొండేపూడి సహకార సంఘం కమిటీ ఛైర్మన్ పోలినాటి రామచంద్రరావు, సభ్యులు సూర్యనారాయణ రాజు, వెంకటేశ్వరరావు, రామచంద్రపురం వ్యవసాయ పరపతి సంఘం కమిటీ ఛైర్మన్ కొండిపాటి కోటేశ్వరరావు, సభ్యులు చింతలపూడి ముత్యాలరావు, దోని లక్ష్మీకాంతం తమ పదవులకు రాజీనామా చేశారు.మొత్తం మీద కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇప్పటివరకు ఆయా పదవులపై మక్కువ పెంచుకున్న టీడీపీ, జనసేన నేతలు ఫలానా మార్కెట్‌కమిటీ నాదని, ఫలానా దేవస్థానం ఛైర్మన్ నాకేనని ప్రచారాలు చేసుకోవడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఇదిలా ఉండగా జిల్లాలోని రెండో కేటగిరీకి చెందిన దేవస్థానాలకు గత ప్రభుత్వం ట్రస్టు బోర్డులను నియమించింది. ఎన్నికల ఫలితాల అనంతరం వారంతా ఆయా పదవులకు రాజీనామాలు చేస్తారని అంతా భావించారు. అయితే ఇంత వరకు ఎవరూ రాజీనామాలు ప్రకటించలేదు.త్వరలో వీరి పదవులు కూడా తొలగించి కొత్తవారికి అప్పగించే అవకాశం ఉంది.వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు వైసీపీ ప్రభుత్వం ఎన్నికల నిర్వహించకుండా తాత్సారంచేస్తూ త్రిమెన్ కమిటీలతోనే పాలన కొనసాగించింది. ప్రస్తుతం వారిని కూడా తొలగించే అవకాశం ఉంది. ఈ మేరకు ఇప్పటికే త్రిమెన్ కమిటీలపై ఒత్తిడి పెరిగింది.



కొవ్వూరులో ముస్తాబైన అన్న క్యాంటీన్ వద్ద టీడీపీ నాయకులు

నేడు కొవ్వూరులో అన్న క్యాంటీన్ ప్రారంభం

కొవ్వూరు, జూన్ 8 : కూటమి ప్రభుత్వం వచ్చిందో లేదో.. మళ్లీ అన్న క్యాంటీన్లకు కళొస్తుంది. గత ఐదేళ్లుగా అన్న క్యాంటిన్లు మూతపడి ఉన్నాయి.. వైసీపీ నాయకులు అన్న క్యాంటిన్ భవనాలను నిరుపయోగంగా మార్చేశారు. అయితే కూటమి అధికారంలోకి రావడంతో అన్న క్యాంటిన్లు తెరిచేందుకు నాయకులు ఉవ్విళ్లూరుతున్నారు. జిల్లాలో తొలిసారిగా కొవ్వూరు బస్టాండ్ సెంటర్‌లో ఉన్న అన్న క్యాంటిన్‌ను ఆదివారం ప్రారంభిస్తున్నట్టు కొవ్వూరు నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో మూసివేసిన అన్న క్యాంటిన్‌ను గత రెండు రోజులుగా టీడీపీ నాయకులు శుభ్రం చేయిస్తున్నారు.దీనిలో భాగంగా శనివారం పరిశీలించారు. ఆదివారం ఉదయం 11 గంటలకు అన్న క్యాంటిన్‌ను పునః ప్రారంభిస్తున్నామన్నారు. ప్రభుత్వం అధికారికంగా అన్న క్యాంటిన్‌ను ప్రారంభించే వరకు కొవ్వూరు నియోజకవర్గ టీడీపీ నాయకులంతా కలిసి నిర్వహణ బాధ్యతలు చేపడతామన్నారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దాయన రామకృష్ణ, సూరపనేని చిన్ని, పొట్రు శ్రీనివాసరావు, మద్దిపాటి సత్యనారాయణ, సూర్యదేవర రంజిత్. తోరం నగేష్, కురుకూరి బుజ్జి, గెల్లా సురేష్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇకనైనా..తెరుస్తారా!

రైల్వే ప్రీ పెయిడ్ ఆటో బూత్ గాలికొదిలేశారు..

రాజమహేంద్రవరం, జూన్ 8(ఆంధ్రజ్యోతి): ఉన్నతాశయం.. ఉన్నతాధికా రులు..పాలకుల నిర్లక్ష్యం కారణంగా నీరుగారుతోంది.రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పోలీస్ ప్రీ-పెయిడ్ ఆటో బూత్ పట్టించుకోకపోవడంతో డంపింగ్ యార్డును తలపిస్తోంది. రాజమండ్రి రైల్వే స్టేషనుకు పగటి కంటే రాత్రి వేళల్లో ఎక్కువ సంఖ్యలో రైళ్లు వస్తుంటాయి. ప్రతి రోజూ సుమారు 120 రైళ్లు నడుస్తుండగా 10 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటా రు. పర్వదినాల్లో ఆ సంఖ్య రెట్టింపు ఉంటుంది. కోణార్క్, ముంబై కాకినాడ, సంత్రాగచి సికింద్రాబాద్, ఈస్ట్‌కోస్ట్ తదితర రైళ్లు అర్ధరాత్రి వేళల్లో వస్తుం టాయి.ఆ సమయాల్లో ప్రయాణికులు.. ముఖ్యంగా మహిళలు, చిన్న పిల్లలతో వచ్చేవారు,వృద్ధులు ఇంటికి చేరుకోవడానికి భద్రతపరంగా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉండేది. నగర శివారు ప్రాంతాలకు వెళ్లాలంటే భయపడేవారు. దీంతో ఉదయం వరకూ రైల్వే స్టేషన్‌లోనే వేచి ఉండి తెల్లారిన తర్వాత వెళ్లేవారు. ఈ పరిస్థితిని గమనించి టీడీపీ ప్రభుత్వ హయాంలో 2017 మార్చి 29న రైల్వే స్టేషన్‌లో ఆటో ప్రీపెయిడ్ బూత్ ఏర్పాటు చేశారు. దీనికి అప్పటి ఎస్పీ బి.రాజకుమారి ప్రత్యేక చొరవ చూపించారు.ఈ బూత్‌లో 24 గంటలూ పోలీసులు ఉండేవారు. ప్రయాణికులు ఆటో కోరితే పోలీసులు ఆ ఆటో నెంబరు, డ్రైవరు ఫోన్ నెంబరు తీసుకొని సీరియల్ విధానంలో పంపించేవాళ్లు.ఆయా ప్రాంతాలకు నిర్ధారిత కిరాయి ముందుగానే కంప్యూటర్‌లో పొందుపరచడం తో పోలీసులే డబ్బులు తీసుకొని ప్రయాణికులకు రశీదు ఇచ్చేవారు. దీంతో ప్రయాణికులకు భద్రతపై భరోసా ఉండేది. అర్ధరాత్రి సమయంలో ఒంటరి మహిళలు హాయిగా ఇంటికి చేరుకునేవారు. అయితే కరోనా సంక్షోభంలో ఈ బూత్ మూతపడింది.ఆ తరువాత పట్టించుకోలేదు. ఈ బూత్‌ని పునఃప్రారంభించాలని సుమారు ఏడాది కిందట 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తీసుకురావడంతో శుభ్రం చేసి హడావుడి చేశారు. కానీ తర్వాత సిబ్బంది కొరతను కారణంగా చూపుతూ మళ్లీ గాలికొదిలేశారు. ప్రస్తుతం పోలీస్ ప్రీపెయిట్ ఆటో బూత్ లోపల, బయటా చెత్తతో దుర్వాసన వస్తోంది.సదుపాయం ఉన్నప్పటికీ ఉపయోగంలోకి తీసుకురాలేకపోవడంపై ప్రయాణికులు మండిపడుతున్నారు.ఎన్ఎస్‌జీ-2 హోదా పొందిన ఈ స్టేషన్‌లో ప్రీ-పెయిడ్ ఆటో బూత్ డంపింగ్ యార్డుగా మారడంపై విస్తుపోతున్నారు.





రైల్వే స్టేషన్‌లో చెత్తతో నిండి ఉన్న ప్రీపెయిడ్ ఆటో బూత్

అమృతమూర్తికి అశ్రునివాళి



కీ॥శే॥ శ్రీ మలిరెడ్డి వీర్రాజు గారు
జననం : 01-01-1946 మరణం : 02-06-2024
మంచికి, మమతానురాగాలకు మారుపేరుగా నిలిచి, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కుటుంబశ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేసి, కుటుంబసభ్యులందరికీ ఏవిధమైన సమస్యలూ రాకుండా కాపాడుకుంటూ వస్తున్న మా ఇంటి దైవం
శ్రీ మలిరెడ్డి వీర్రాజు గారు
అకాలమృతికి చింతిస్తూ... వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...
కుమారుడు : మలిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ కోడలు : సత్యమణి
కుమార్తె : పోతుల లక్ష్మీ సూర్య కుమారి అల్లుడు : వీర్రాఘవులు
మనుమరాళ్ళు: ఉమ, రమ్య, విజయ, పద్మ, అన్నపూర్ణ మరియు బంధుమిత్రులు
పెద్దకార్యం : ది. 12-06-2024 (బుధవారం) కె. నాయకంపల్లి (గండేపల్లి మండలం)లో మా స్వగృహమునందు జరుపబడును. సెల్: 70934 93065



స్వచ్ఛందంగా రాజీనామా చేస్తారా... ఉత్తర్వుల కోసం వేచిచూస్తారా?

- చర్చనీయాంశంగా అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యుల భవితవ్యం
- చోటు దక్కించుకునేందుకు ద్వితీయశ్రేణి నాయకుల ప్రయత్నాలు

అన్నవరం, జూన్ 8: ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధిలో పాలక మండలి సభ్యులు కొనసాగింపు రత్నగిరిపై చర్చనీయాంశంగా మా రింది. ప్రతి రెండేళ్లకు ఒకసారి ప్రభుత్వాలు తమ నాయకుల సిఫార్స్‌తో వారి అనుచరులకు పాలకమండలి సభ్యులుగా నియమిస్తారు. గత ప్రభుత్వంలో రెండు పర్యాయాలు పాలకమండలిని నియమించగా ప్రస్తుతం ఉన్న పాలకమండలి 2023 ఫిబ్రవరి 9న ప్రమాణస్వీకారం చేయగా వారికి 2025 ఫిబ్రవరి 8తో గడువు ముగియనుంది. నూతనంగా ఎన్‌డీఏ ప్రభుత్వం కొలువుదీరనుండడంతో పలు చోట్ల నామినేటెడ్ పదవులకు కొందరు స్వచ్ఛందంగా రాజీనామాలు చేస్తుండగా అన్నవరం దేవస్థానంలో సభ్యులు మాత్రం స్వచ్ఛందంగా తప్పుకుంటారా లేక ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చేవరకు వేచిచూస్తారా అనేది తేలాల్సి ఉంది. కొత్త ప్రభుత్వం కొలువుదీరకముందే సీఎంవో కార్యాలయం నామినేటెడ్ పోస్టులను రద్దు చేస్తున్నట్లు ఇప్పటికే ఉత్తర్వులు వెలువరించగా ఆదేశాలు సంబంధిత కార్యాలయాలకు చేరలేదు. ప్రస్తుతం ఉన్న పాలకమండలిలో చైర్మన్, ఐ.వి. రోహిత్ వంశపారంపర్య ధర్మకర్తగా, ప్రధానార్చకులు ఎక్స్ అఫీషియో సభ్యుడిగా కొనసాగుతున్నారు. వీరిద్దరు మినహా ఉత్తర్వులు వెలువడితే 14 మంది సభ్యులు రాజీనామాలు చేయాల్సిందే. దేవస్థానంలో పాలకమండలి సభ్యులు ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాలపై దృష్టిసారించాల్సి ఉన్నప్పటికీ అవేమీ పట్టించుకోకుండా కేవలం తమ అనుచరగణంకి దర్శనాలు, సత్రంగదులు కేటాయించలేదంటూ సమావేశపు హాలులో చర్చించడంతో అప్పట్లో పలు విమర్శలు వచ్చాయి. ఎన్నికల కోడ్ నేపథ్యంలో గత రెండునెలలుగా ఎటువంటి పాలకమండలి సమావేశాలు నిర్వహించలేదు. ప్రభుత్వం మారకుండా ఉంటే జూన్ చివరివారంలో పాలకమండలి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ప్రభుత్వం మారడంతో ప్రస్తుత బోర్డు సభ్యులతో ఇక సమావేశం లేకుండానే సెండాఫ్ ఇచ్చే అవకాశాలు ఎక్కువ కనిపిస్తున్నాయి. నూతన పాలకమండలి నియామకానికి ఇంకా రెండు, మూడు నెలల సమయం పడుతుండడంతో చైర్మన్‌తో ఈవో, సంబంధిత విభాగాల అధికారులు చర్చించి ముఖ్యమైన అంశాలకు ఆమోదం తెలుపుతారు. నూతన ప్రభుత్వంలో కొత్త పాలకమండలిలో చోటు దక్కించుకునేందుకు ఇప్పటికే కొందరు ద్వితీయ శ్రేణి నాయకులు ప్రయత్నాలు ప్రారంభించారు. గత టీడీపీ హయాంలో పాలకమండలి సభ్యుల నియామకానికి నోటిఫికేషన్ జారీచేసి దరఖాస్తులు ఆహ్వానించి వారిని నియమించే ముందు సంబంధిత పోలీస్‌స్టేషన్‌లలో ఆయా ఆశావాహులపై ఎటువంటి క్రిమినల్ కేసులు ఉన్నా వారి పేర్లను నిర్మోహమాటంగా తొలగించేవారు. వైసీపీ ప్రభుత్వంలో ఎటువంటి నోటిఫికేషన్లు, విచారణలు లేకుండానే నేరుగా సభ్యులను నియమిస్తూ జీవోను జారీ చేశారు. త్వరలో వచ్చే నూతన పాలకమండలి సభ్యుల నియామకంలో పాత విధానం కొనసాగిస్తారా, వైసీపీ తీసుకొచ్చిన విధానం కొనసాగిస్తారో వేచిచూడాలి. పాలకమండలి నియామకంలో తుని, ప్రత్తిపాడు నియోజకవర్గాలనుంచి ఇద్దరు, జగ్గంపేట, కాకి నాడ, రాజమహేంద్రవరం, పిఠాపురం నియోజకవర్గాల నుంచి ఒక్కొక్కరూ ఇతర ప్రాంతాల్లో పట్టున్న ఎమ్మెల్యేలు తమ అనుచరులకు పాలకమండలిలో సభ్యత్వం ఇప్పించేవారు. త్వరలో కొలువుదీరే ఎన్‌డీఏ ప్ర భుత్వంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకుల ప్రాధాన్యం కల్పించాల్సి ఉండడంతో కూర్పు ఏవిధంగా ఉంటుందో వేచిచూడాలి. వైసీపీ ప్రభుత్వంలో డోనార్ కోటా కింద ద్వారంపూడిచంద్రశేఖరరెడ్డి మామకు రెండు పర్యాయాలు అవకాశం ఇవ్వడం మరో విశేషం.



రామ్‌చరణ్ కలెక్టర్‌గా కారులో వెళుతూ అరటి సైకిల్‌ను ఢీకొన్న సన్నివేశం



కలెక్టర్ పాత్రలో రామ్‌చరణ్ షూటింగ్ దృశ్యం

గేమ్ చేంజర్ సినిమా సందడి

- పేరవరంలో రామ్‌చరణ్‌పై షూటింగ్ సన్నివేశాల చిత్రీకరణ

ఆత్రేయపురం, జూన్ 8: ప్రముఖ హీరో రామ్‌చరణ్ కథానాయకుడిగా నిర్మిస్తున్న గేమ్ చేంజర్ సిని మా షూటింగ్ సన్నివేషాలు కోనసీమలో శరవేగంగా రూపొందిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు శంకర్ పర్యవేక్షణలో పేరవరం ఆర్అండ్‌బీ రోడ్డుపై శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు చలనచిత్ర సన్నివేషాలు రూపొందించారు. రామ్‌చరణ్ కలెక్టర్ పాత్రలో నటిస్తున్న సన్నివేషాలను రూపొందించారు. సింహాచలం, విశాఖపట్నం, మార్గాల్లో వెళుతున్నట్లుగా రోడ్డు నెమ్‌ప్లేట్లను ఏర్పాటుచేసిన దృశ్యాలు, రోడ్డు పక్కనే కొబ్బరిబొండాలు, తాటిముంజుల దుకాణాలు నెలకొల్పడం, హైటెక్ బస్సు అరటి సైకిల్‌ను ఢీకొట్టడం, యువకులు సైకిళ్లపై వెళ్తున్న దృశ్యాలను చిత్రీకరించారు. రామ్‌చరణ్ సినిమా సందడి దృశ్యాలను అభిమానులు కనులారా వీక్షించారు. ఈ సినిమాలోని పలు సన్నివేషాలను తెరకెక్కించారు.

భక్తవత్సల గోవిందా!

- వాడపల్లి వెంకన్న ఒక్కరోజు ఆదాయం రూ.38.36లక్షలు
- స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే విజేతలు





వాడపల్లి వెంకన్న ఆలయంలో పోటెత్తిన భక్తులు

ఆత్రేయపురం, జూన్ 8: కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తజనం పోటెత్తారు. వేకువజామునే స్వామి వారికి సుప్రభాతసేవ, ఐశ్వర్యలక్ష్మీహోమం, బాలభోగం తదితర కార్యక్రమాలను, శాస్త్రోక్తంగా నిర్వహించి స్వా మివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారి తిరువీధులలో ఏడు ప్రదక్షణలు నిర్వహించుకుని భారీ క్యూలైన్ల స్వామివారిని దర్శించుకున్నారు. తులభారాలు, కానుకలు, తలనీలాలు సమర్పించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. భారీ క్యూలైన్ల ద్వారా గోవిందనామస్మరణతో అశేష భక్తజనం స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం రాత్రి వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను అలరించాయి. మండపేట ఎమ్మెల్యే విజేత వేగుళ్ళ జోగేశ్వరరావు, ఉంగుటూరి ఎమ్మెల్యే విజేత పత్సమట్ల ధర్మరాజులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజకీయ ప్రముఖులు, ప్రభుత్వ ఉద్యో గులు స్వామివారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. వివిధ సేవల ద్వారా స్వామివారి ఒక్కరోజు ఆదా యం రూ.38.36 లక్షలు లభించినట్టు డిప్యూటీ కమిషనర్, ఈవో భూపతిరాజు కిషోర్‌కుమార్ తెలిపారు.

శృంగారవల్లభస్వామి ఆలయానికి భక్తుల రద్దీ

పెద్దాపురం, జూన్ 8: కాకికాడజిల్లా పెద్దాపురం మండలంలోని తిరుపతి శృంగారవల్లభస్వామి ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. స్వామివారి దర్శనానికి భక్తులు తెల్లవారు జామునే బారులు తీరారు. టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.2,99,950 అన్నదాన విరాళాలు రూ.89,619 ఆదాయం, కేశ ఖండన ద్వారా రూ.12,080, తులాభారం రూ.750, లడ్డూ ప్రసాదం ద్వారా 25,770, కానుక ద్వారా రూ.350 వెరసి రూ.4,28,519 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. సుమారు 15 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారని తెలిపారు. దేవస్థానం అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు పాల్గొన్నారు.





శృంగారవల్లభస్వామి దర్శనానికి వేచి ఉన్న భక్తులు

అప్పనపల్లి వెంకన్నకు పోటెత్తిన భక్తులు

- బాలబాలాజీ దేవస్థానం ఆదాయం రూ.4,18,282



మామిడికుదురు, జూన్ 8: అప్పనపల్లి బాలబాలాజీ దేవస్థానం శనివారం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచి భక్తులు వైనతేయ నదిలో స్నానమాచరించి స్వామివారి దర్శనానికి బారులు తీరారు. కొత్త, పాత ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. శనివారం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని 4,585 మంది భక్తులు దర్శించుకున్నారని, 3,471మంది అన్నప్రసాదం స్వీకరించారని, వివిధ ఆర్జిత సేవల ద్వారా రూ.4,18,282 ఆదాయం వచ్చిందని సహాయ కమిషనర్ జి.మాధవి తెలిపారు. భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా ఏసీ, సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

నిత్యాన్నదానానికి రూ.10వేలు విరాళం

బాలబాలాజీ స్వామి నిత్యాన్నదాన పథకానికి యలమంచిలి గ్రామం వైవీలంక బాడవకు చెందిన పాతబళ్ల సూర్యనారాయణ-సుధారాణి దంపతులు రూ.10వేలు విరాళాన్ని అందించారు. దాత దంపతులకు స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందించారు.

సత్యదేవా నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

అన్నవరం, జూన్ 8: అన్నవరం దేవస్థానంలో నిర్వహిస్తున్న సత్యదేవా నిత్యాన్నదాన పథకానికి శనివారం హైదరాబాద్‌కు చెంది న వి.మల్లపురాజు రూ.1,00,116లు విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని దాత అన్నదాన సూపరింటెండెంట్ కంచి మూర్తికి అందజేయగా ఆయన దాతను అభినందించి వారికి స్వామివారి ప్రసాదం, ప్రత్యేక దర్శనం కల్పించారు.



సూపరెంటెండెంట్ కంచి మూర్తికి విరాళం అందజేస్తున్న దాత

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

FINANCE

గవర్నమెంట్ రిటైర్డ్ పెన్షనర్స్‌కు (కేంద్ర/ రాష్ట్ర), ప్రభుత్వ ఉద్యోగస్తులకు (కేంద్ర / రాష్ట్ర) సులభ వాయిదాల పద్ధతిలో వెంటనే ఫైనాన్స్ చేయబడును. వెంకటేశ్వర ఫైనాన్స్. Govt. Reg.No.176/2019. Cell: 9550648668
AJD:177194

శ్రీమాతా శారీస్ సెంటర్ (రిజి)

ఆసక్తి ఉన్న స్త్రీపురుషులు కొద్ది మొత్తం డిపాజిట్ హామీ కట్టండి. మేము మీకిచ్చిన వస్త్రాలను కాకినాడ A.P.S.P. ఎదుట ఉన్న మేము మీకిచ్చిన షాపులో లేక, మీ ఇంటి వద్ద అమ్మటకు పెట్టుకొని, కొనుటకు వచ్చిన వార్కి అప్పిపెట్టి ప్రతీ నెల టపాంవి జీతాలను పొందండి. సెల్: 98480 49875
AJD186517

శ్రీమాతా మ్యారేజ్ లైన్స్ (రిజి)

SC, పద్మశాలి, కులప్రసక్తి లేని ప్రథమ, ద్వితీయ వివాహ వధూవరులకు వార్కి కావాల్సిన వధూ, వరులను చూడబడును, వరులు ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగాలు లేక వ్యాపారాలు చేస్తున్న వార్కై ఉండాలి (1సం. సర్వీస్ రుసుము చార్జీ రూ.1500/- రిటర్న్ ఉండదు) కాకినాడ. సెల్: 98480 49875
AJD :186518

గ్యాస్ట్రిక్ తగ్గుటకు

పథ్యము అవసరం లేదు ఎంతటి జఠిలమైన గ్యాస్ట్రిక్-అసిడిటీ అయినా శాశ్వతంగా నివారణ అగును. సంప్రదించండి. సెల్: 9866238384
AJD :177419

SALE / LEASE

→ 33 ఎకరాల రొయ్యల చెరువు, వత్సవాయి మండలం, NTR జిల్లా హైవే నుంచి 6Km, పెద్ద, ఎలక్ట్రిసిటీ 200KV, ట్రాన్స్‌ఫార్మర్లు, చెరువుకి దారి కలదు. సంప్ర॥ 7981993935.
AJG-191117

GODOWN FOR SALE

కాకినాడలో 30 సెంట్లు (1457 చ॥గ॥)లో 8000 చ॥అ॥ మొత్తం లేదా విడిగా (4x365 చ॥గ॥లు) నెలకు 1,00,000 (లక్ష)పైగా అద్దెలు వచ్చే గొడౌన్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 99493 43008.
AJD :6

JOBS

కాకినాడలో సర్పవరం జంక్షన్ వద్ద ఫుడ్ సెంటర్‌లో పనిచేయుటకు వంట మాస్టర్లు, జ్యూస్ బాయ్, గూడ్స్ ఆటో డ్రైవరు, గుమస్తా, సేల్స్ M/F, పొలంలో పనిచేయుటకు ఆడ, మగ జంట కావలెను. సంప్ర॥ 99493 43008.
AJD :7

భవన నిర్మాణ కార్మికుల కోసం

సివిల్ కాంట్రాక్టర్లు, బిల్డర్లు, భవన నిర్మాణ కార్మికులు 5సం॥ లకు 5 లక్షల ప్రభుత్వ లేబర్ గుర్తింపు కార్డు కోసం సంప్రదించండి. శ్రీ గరుడ సేవా సంస్థ, రాజమండ్రి సెల్: 7382451515
AJD :

AYURVEDA

★ ధనవంతి ఆయుర్వేద పరిహారం మీ లైంగిక సమస్యలకి మా నూతన చికిత్స నుంచి మీ ఇంద్రియమును ఏడు నుండి ఎనిమిది ఇంచులు పొడవు అలాగే 3-4 ఇంచుల లావు చక్కగా దృఢంగా చేసుకోండి. లైంగిక సామర్థ్యాన్ని 30 నుంచి 40 నిమిషాల వరకు పెంచుకోండి. తక్షణమే కాల్ చేయండి. 7411665060 AJH-002397

4 Lines CLASSIFIED Rs.230/- Only

వర్మపై దాడి ఘటన దర్యాప్తునకు ప్రత్యేక బృందం

- ఫిర్యాదు చేసిన వన్నెపూడి సర్పంచ్

గొల్లప్రోలురూరల్, జూన్ 8: గొల్లప్రోలు మండలం వన్నెపూడిలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మపై దాడి సంఘటనపై దర్యాప్తు కోసం ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేయనున్నారు. దాడి సంఘటనపై వర్మ, ఇతర టీడీపీ నేతలు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గొల్లప్రోలు పోలీసుస్టేషన్ పరిధిలో అందిన ఫిర్యాదులు, పోలీసుల విచారణ తదితర నివేదికలను ఎస్పీ కార్యాలయానికి పంపాలని ఆదేశాలు అందాయి. ఒక సీఐ నేతృత్వంలో బృందం ఈ సంఘటనను విచారిస్తుందని పోలీసులు తెలిపారు. శుక్రవారం రాత్రి జరిగిన సంఘటనపై వన్నెపూడి సర్పంచ్ కందా సుబ్రహ్మణ్యం గొల్లప్రోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో జనసేన పార్టీకి అనుకూలంగా పనిచేయడంతో వర్మ తమ ఇంటికి వచ్చినట్లు సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ నేపథ్యంలో ఇటీవల జనసేన పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ బవిరిశెట్టి రాంబాబు తన రాజకీయ మనుగడ పోతుందనే భావనతో వర్మను హతమారిస్తే తమకు అడ్డురారని భావించి, రాంబాబు అనుచరులు మెయిళ్ల వీరరాఘవరావు, కందా సత్తిబాబు, దొడ్డిపట్ల తిరుపతయ్య, పాలిశెట్టి తమ్మారావు, జ్యోతుల శ్రీను, మెయిళ్ల శ్రీను, జ్యోతుల దత్త, కందా రాంబాబు, శ్రీనివాసరావు, ఎర్రా త్రిమూర్తులు, మొయిళ్ల బేబీ, రాజాతో సహా 70మంది వర్మ తదితరులు తిరిగి వెళుతుండగా రాళ్లు, ఇటుకలు, డ్రింక్ సీసాలు, ఇతర మారణాయుదాలతో దాడి చేసి కారు అద్దాలు పగులగొట్టి హత్యాయత్నానికి పాల్పడ్డారని వివరించారు. కొంత దూరంలో ఉన్న తాము అక్కడకు వెళ్లే సరికి వారు పరారైనట్లు తెలిపారు. దీనిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. శనివారం రాత్రి వరకూ కేసు నమోదు చేయనట్లు సమాచారం. పోలీసులు వివరాలు తెలిపేందుకు ముందుకు రావడం లేదు.

శ్రీప్రకాష్‌లో టీటీ పోటీలు ప్రారంభం



శ్రీప్రకాష్‌లో హోరాహోరీగా జరుగుతున్న టీటీ పోటీలు

పెద్దాపురం, జూన్ 8: కాకినాడ జిల్లా పెద్దాపురంలోని స్థానిక శ్రీప్రకాష్ సినర్జీస్ పాఠశాలలో రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్ పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఏపీటీటీఏ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. టీటీ పోటీలను ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్, ఏపీటీటీఏ వైస్‌ప్రెసిడెంట్ సీహెచ్ విజయ్‌ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో అత్యుత్తమ నైపుణ్యాలను ప్రదర్శించాలన్నారు. తద్వారా మరిన్ని విజయాలను భవిష్యత్తులో సాధించగలుగుతామన్నారు. తమ పాఠశాలలో ప్రతీ ఏడాది టేబుల్ టెన్నిస్ పోటీలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. కోచ్ వేణుగోపాల్ మాట్లాడుతూ టీటీ పోటీలు విద్యార్థుల క్రీడా భవిష్యత్తుకు ఎంతో ఉపకరిస్తుందన్నారు. ఈ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 540మంది క్రీడా కారులు హాజరయ్యారు. మూడు రోజులపాటు ఈ పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. తొలిరోజు అండర్ 11, 13, 15 విభాగంలో బాలురు, బాలికలు తలపడతారన్నారు. ఈ కార్యక్రమంలో టీటీ అంపైర్లు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పూర్తయిన డొంకరాయి పవర్ కెనాల్ పనులు

- ఏపీ జెన్‌కో సీలేరు కాంప్లెక్స్ ఇంజనీర్ ప్రశాంత్‌కుమార్

మోతుగూడెం, జూన్ 8: డొంకరాయి పవర్ కెనాల్ నిర్వహణ పనులు ఆదివారం సాయంత్రంతో ముగుస్తాయని ఏపీ జెన్‌కో సీలేరు కాంప్లెక్స్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కేకేవీ ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ ఆదివారం అర్ధరాత్రి నుంచి లేదా సోమవారం ఉదయం నుంచి డొంకరాయి పవర్ కెనాల్ ఎల్‌సీ అనుమతులు బ్యాక్ చేయనున్నామన్నారు. గత నెల 28 నుంచి డొంకరాయి పవర్ కెనాల్‌కు అనుమతులు మంజూరు కావడంతో 16 కిలోమీటర్ల పొడవు గల డొంకరాయి పవన్ కెనాల్ రెండు రీచ్‌ల్లో కెనాల్ గట్లు బాగా దెబ్బతిన్న ప్రదేశాల్లో గ్రౌంటింగ్ పనులను, కెనాల్ అడుగు భాగంలో కాంక్రీట్ పనులను దాదాపు పూర్తి చేశామన్నారు. ఆదివారం ఎక్కడైన చిన్నచిన్న పనులు మిగిలి ఉంటే వాటిని కూడా ఆదివారం సాయంత్రంలోపు పనులు పూర్తి చేయిస్తామని అనంతరం గ్రిడ్ అధికార్ల ఆదేశాల మేరకు ఆదివారం అర్ధరాత్రి నుంచి లేదా సోమవారం నుంచి డొంకరాయి పవర్ కెనాల్‌లో నీటిని విడుదల చేసి పొల్లూరు, డొంకరాయి జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి పునఃప్రారంభానికి చర్యలు తీసుకుంటామని ఎస్ఈ కేకేవీ ప్రశాంత్‌కుమార్ తెలిపారు.

- కెనాల్ పనులను పరిశీలించిన జెన్‌కో సీఈ

డొంకరాయి కెనాల్ మరమ్మత్తుల పనులను సీలేరు కాంప్లెక్సు చీఫ్ ఇంజనీర్ బి.శ్రీధర్ శనివారం పరిశీలించారు. 16 కిలోమీటర్ల పరిధిలో గల రెండు రీచ్‌ల్లో గల గ్రౌంటింగ్, కాంక్రీట్ పనులను పరిశీలించి, ఎక్కడా ఎటువంటి నాణ్యతా లోపాలు తలెత్తకుండా అధికార్లు పర్యవేక్షణ నిరంతరం ఉండాలని ఇంజనీర్లకు సూచించారు. పనులు ఎప్పటికీ పూర్తి కానున్నాయో అక్కడ ఉన్న ఇంజనీర్లను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డొంకరాయి ఈఈలు విజయ్‌కుమార్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కెనాల్ అడుగు భాగంలో కాంక్రీట్ పనులను చేస్తున్న కార్మికులు, పనులు పరిశీలిస్తున్న జెన్‌కో సీఈ

ఏపీ పౌల్ట్రీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా కోమట్లపల్లి ఎన్నిక

ఉండ్రాజవరం, జూన్ 8: ఉండ్రాజవరం మండలం కాల్ధరి గ్రామానికి చెందిన జడ్పీటీసీ మాజీ సభ్యుడు, ప్రముఖ పౌల్ట్రీ పరిశ్రమ యజమాని కోమట్లపల్లి వెంకట సుబ్బారావు శనివారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఏపీ పౌల్ట్రీ ఫెడరేషన్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈయ న ఇంతవరకు ఫెడరేషన్ వైస్ ఛైర్మన్‌గా పనిచేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ కోళ్ల పరిశ్రమ ప్రస్తుతం ఒడిదుడుకులతో నడుస్తోందని, రైతులు సమస్యలు, నష్టాలను ఎదుర్కొంటున్నారని చెప్పారు. సదరు సమస్యలను నూతన ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని అన్నారు. ఆయన ఎన్నికపట్ల మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, టీడీపీ మండలాధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ, కోళ్ల పరిశ్రమ యజమానులు గన్నమని వెంకట సుబ్రహ్మణ్యం, కుదప చక్రపాణి, మల్లిన శ్రీనివాసరావు, బూరుగుపల్లి రాంబాబు, బూరుగుపల్లి వెంగళరావు, బూరుగుపల్లి శ్రీనివాసరావు, అభినందనలు తెలిపారు.



వెంకటసుబ్బారావును అభినందిస్తున్న మాజీ సర్పంచ్ వెంకటసుబ్రహ్మణ్యం

పెద్దాపురంలో చోరీ

- 10 కాసుల బంగారు ఆభరణాలు అపహరణ

పెద్దాపురం, జూన్ 8: ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి సుమారు 10 కాసుల బంగారు ఆభరణాలను అపహరించుకుపోయిన సంఘటన కాకికాడ జిల్లా పెద్దాపురం పట్టణ పరిధిలోని ప్లీడర్స్ వీధిలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ప్లీడర్స్ వీధిలో నివాసం ఉంటున్న నామా సతీష్ బంధువుల ఇంటికి వెళ్లాడు. ఇంట్లో ఎవరూ లేరని గమనించిన దుండ గులు ఇంట్లోకి చొరబడి దోపిడీకి పాల్పడ్డారు. దీనిపై పోలీ సులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. క్లూస్ టీమ్‌ను రప్పించి ఆధారాలు కోసం అన్వేషించారు. దీనిపై కేసును నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.



చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న క్లూస్ టీమ్

విద్యుదాఘాతంతో కార్మికుడి మృతి

జగ్గంపేట, జూన్ 8: రైసు మిల్లులో పనులు చేస్తుండగా విద్యుదాఘాతంతో ఓ కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘ టన శనివారం జరిగింది. రాయ వరం మండలం చెల్లూరు గ్రామానికి చెం దిన పోలిశెట్టి వీరవెంకట సత్యనారా యణ జగ్గంపేట మండలం గుర్రప్పాలెంలో ఉన్న బాలాజీ రైసుమిల్లులో పెయింటింగ్ పనులు చేస్తున్నాడు. ఇనుప గడ్డించిను జరుపుతుండగా వెల్డింగ్ పనులు చేస్తున్న వైర్లు దానికి తగలడంతో విద్యుత్ షాక్ తగిలింది. దీంతో సత్యనారాయణ అక్కడికక్కడే చనిపోయాడు. జగ్గంపేట పోలీసులు కేసు నమోదు చేశారు.

రంపలో అనూహ్యంగా టీడీపీకి పెరిగిన ప్రజాదరణ

- గతం మాదిరిగానే ఫలించిన కొత్త అభ్యర్థి ప్రయోగం

(రంపచోడవరం)

రంపచోడవరం మన్యం నియోజకవర్గంలో ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అనూహ్యంగా ప్రజాదరణ పెరిగింది. వివరాల్లోకి వెళితే 2019 ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీకి 59,112 ఓట్లు రాగా వైసీపీకి 98,318 ఓట్లు వచ్చాయి. ఆ ఎన్నికల్లో 39,206 ఓట్ల మెజారిటీతో వైసీపీ విజయం సాధించగా ఈ ఎన్నికల్లో తెలుగుదేశం గత ఎన్నికల కంటే 30,975 ఓట్లను అదనంగా సాధించి ప్రతికూల పరిస్థితులను అధిగమించి, ఊహించని రీతిలో తెలుగుదేశం పార్టీ ప్రజాదరణ పొంది 90,087 ఓట్లను గడించింది. 2019 ఎన్నికల్లో వైసీపీకి 98,318 ఓట్లు సాధించగా ఈ ఎన్నికల్లో 17,370 ఓట్లను కోల్పోయి 80,370 ఓట్లను మాత్రమే సాధించింది. తెలుగుదేశం సాధించిన ఈ విజయానికి గల కారణాలను విశ్లేషిస్తే గత ఎన్నికలన్నిటినీ పరిశీలించి 1983 నుంచి 2019 వరకూ జరిగిన ఎన్నికల్లో 2004 వరకూ ఆరు ఎన్నికల్లో వరుస విజయాలను సాధించి 2009 నుంచి 2019 వరకూ వరుస అపజయాలను చవిచూసింది. 2009లో సుమారు 10 వేల ఓట్ల తేడాతో నష్టపోయిన తెలుగుదేశం పార్టీ 2014లో 20 వేల మేర ఓట్ల నష్టంతో పరాజయం పొందిన టీడీపీ, 2019 ఎన్నికలు వచ్చేసరికి 39,206 ఓట్ల నష్టాన్ని చవి చూసింది. దీంతో ఈస్థానం విషయంలోనూ అభ్యర్థిత్వం విషయంలోనూ అనేక పరిశీలనలు, సర్వేలతోపాటు తీవ్ర కసరత్తు చేసి, కొత్తవారికి ఇవ్వడం ద్వారానే ఇక్కడ విజయం సాధ్యమవుతుందని 1989, 2004 ఎన్నికల ఫలితాల ద్వారా గుర్తించి ఈమారు కొత్తవారిని బరిలో దించారు. ఆ మేరకే ఊహించనిరీతిలో మిరియాల శిరీషదేవి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయగా ఆ మేరకే విజయం కూడా దక్కింది. ఈ విజయం ఎలా ఉందంటే ఏకంగా 2019 కంటే 30,975 ఓట్లను అదనంగా సాధించింది. ఇందులోగల ప్రధాన కారణంగా జనసేన వైపు నిలిచిన యువత ఓటు, బీజేపీ ఓటు కూడా తెలుగుదేశానికి బాగా బదిలీ అయింది. ఫలితంగా వైసీపీ ఓట్ల నుంచి 17,370 ఓట్లను చీల్చడం, పోలింగ్‌లో పెరిగిన 6వేల ఓట్లను దక్కించుకోవడం, గతంలో కంటే ముగ్గురు అభ్యర్థులు తగ్గడం, ఇతరులకు గతంలో వచ్చిన ఓట్లు కూడా మరలడం వంటి అనేక అంశాలు టీడీపీకే మేలు చేశాయి.

టీడీపీ కార్యకర్తలపై వైసీపీ దాడి

- నలుగురికి గాయాలు
- రామకోవెల శుభ్రం చేస్తుండగా జరిగిన వివాదం

కొత్తపల్లి, జూన్ 8: రామకోవెల శుభ్రం చేస్తుండగా అక్కడ నిద్రిస్తున్న యువకుడిని కాసేపు బయట ఉండమని చెప్పిన సంఘటనలో వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య శనివారం రాత్రి గొడవ జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం. కాకినాడజిల్లా కొత్తపల్లి మండలం కొండెవరం శివారు కాశివారిపాకలు గ్రామంలో ఉన్న రామాలయాన్ని శుభ్రం చేసేందుకు అదే గ్రామానికి చెందిన మహిళ శనివారం రాత్రి వెళ్లారు. అప్పటికే ఆలయంలో యువకుడు ఫ్యాన్ వేసుకుని నిద్రిస్తున్న సందర్భంలో మహిళ ఆలయాన్ని శుభ్రంచేయాలని కాసేపు బయటకు వెళ్లాలని చెప్పి ఫ్యాన్ స్విచ్ఛాఫ్ చేసింది. దీంతో కోపోద్రిక్తుడైన యువకుడు మహిళను జుట్టుపట్టుకొని లాగడం, ఈ విషయాన్ని ఆ మహిళ గ్రామంలో ఉన్న పెద్దలకు సమాచారం ఇచ్చింది. దీంతో గ్రామానికి చెందిన వైసీపీకి నాయకుడు వి.వెంకన్నతోపాటు అతని అనుచరులు మహిళను జుట్టపట్టుకొని లాగిన యువకునిపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. రామాలయం వద్ద గొడవ జరుగుతుందని గమనించిన టీడీపీ కార్యకర్తలు వెళ్లి గొడవకు కారణాలు ఆరా తీయడంతో ఎన్నికల నేపథ్యంలో ఉన్న మనస్పర్థలతో వైసీపీ కార్యకర్తలు టీడీపీ కార్యకర్తలపై దాడిచేశారు. దాడిలో రాయుడు వెంకట రమణ, పిల్లి లోవరాజు, వాసంశెట్టి శ్రీను, రాయుడు అప్పారావుకు తీవ్రగాయాలయ్యాయి. తలకు తీవ్ర గాయాలవడంతో చికిత్స కోసం పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకొన్న కొత్తపల్లి ఎస్ఐ వీపీ స్వామినాయుడు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.





కాశివారిపాకల్లో వైసీపీ దాడిలో గాయాలపాలైన టీడీపీ కార్యకర్తలు

మహోన్నత వ్యక్తి రామోజీరావు

రాజమహేంద్రవరం అర్బన్, జూన్ 8 : పాత్రికేయ రంగంపై చెరగని ముద్ర వేసిన ఈనాడు అధినేత రామోజీరావు ఇక లేర నే వార్త ప్రతి ఒక్కరినీ కంట తడిపెట్టిస్తున్నదని, సినీ రంగంలో కూడా ఎంతోమంది సామాన్య కళాకారులను పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి రామోజీరావు అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ రామోజీరావు మరణ వార్త తెలుగుజాతిని శోకసంద్రంలో ముంచి వేసిందని తెలిపారు. తెలుగు భాషకు ఆయన చేసిన సేవలు మరవలేనివని పురందేశ్వరి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

అక్షరయోధుడు రామోజీకి అశ్రునివాళి

- ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత మృతికి సంతాపం
- ఆయన చిత్రపటాలకు నివాళులర్పించిన పలువురు నాయకులు

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 8: రామోజీరావు మృతి తెలుగు వారందరికి తీరని లోటని రాజమహేంద్రవరం రూరల్, సిటీ ఎమ్మెల్యే విజేతలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈనాడు గ్రూప్ అధినేత చెరుకూరి రామోజీరావు మృతికి పలువురు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గోరంట్ల నివాసం, ప్రెస్‌క్లబ్ వద్ద రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిజాయితీ విలువలతో కూడిన జర్నలిజంతో తెలుగు వారి గుండెల్లో రామోజీరావు ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారన్నారు. కార్యక్రమం లో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పాళ్ళ సుబ్బారావు, సీసీసీ ఎండీ పంతం కొండలరావు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కుడుపూడి పార్థసారథి, సీనియర్ పాత్రికేయుడు వీవీఎస్.కృష్ణకుమార్, జీపీ భూషణ్‌బాబు, మండెల శ్రీరామ్మూర్తి, గెద్దాడ నవీన్, పిటిఐ రాజా, సన్నిదానం శాస్త్రి, సాయిబాబా, మోహన్, పాత్రికేయులు వి.రామకృష్ణ, ఎంటీవీ సారథి, శ్రీపాద పురుషోత్తంశాస్త్రి, కళాధర్, వెంకట్రావు, ఓలేటి భాస్కర్, ఎం.రమేష్, ఆకుల ఈశ్వర్, గోపి, గౌతమ్ పాల్గొన్నారు.

కడియం: ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా పనిచేసే నిరుద్యోగులకు చెరుకూరి రామోజీరావు ఓ స్ఫూర్తి అని ఎస్ఐ నాగదుర్గాప్రసాద్, విశ్రాంత ఎంఈవో వి.లజపతిరాయ్ కొనియాడారు. రామోజీరావు మృతి నేపథ్యంలో కడియం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సంతాపసభను శనివారం కడియం ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేశారు. అతి సామాన్య వ్యక్తిగా జీవితం ప్రారంభించి అనేక రంగాల్లో అత్యున్నత స్థాయికి చేరిన రామోజీరావు మరణం తీరని లోటు అన్నారు. పత్రిక, సినిమా, టీవీ రంగాల్లో ఆయన సాధించిన విజయాలు ఆయనకే కాకుండా యావత్ తెలుగుజాతికి గర్వకారణంగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో మార్గాని సత్యనారాయణ, వెలుగుబంటి నాని, పల్ల సుబ్రహ్మణ్యం, ముద్రగడ జెమీ, నాగులపల్లి వీరబాబు, పుల్లా చినసత్యనారాయణ, చిలుకూరి శ్రీనివాసరావు, ఆదిమూలం సాయిబాబా, ఉండమట్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



కడియంలో రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

గోకవరం: గోకవరంలోని టీడీపీ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటాన్ని ఏర్పాటుచేసి నాయకులు నివాళులర్పించారు. మాజీ జడ్పీటీసీ పాలూరి బోస్, మంగరౌతు రాము, బత్తుల సత్తిబాబు తదితరులు మాట్లాడుతూ అక్షరం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బతికించిన భీష్ముడు రామోజీరావు అని, మార్గదర్శిని స్థాపించి తద్వారా ప్రతిఒక్కరికీ ఆర్థిక పరిపుష్టిని పెంపొందించారన్నారు. రామోజీ ఫిలిం సిటీ స్థాపించి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో స్థానం సంపాదించి తెలుగువారి కీర్తిని నలుమూలల వ్యాపింపజేశారని కొనియాడారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నల్లమిల్లి

రాజానగరం: రామోజీరావు మృతికి అసోసియేషన్ ఫర్ మేన్ కైండ్, మోరల్స్ అచీవ్‌మెంట్-కమ్మ సమావేశం సంతాపం తెలిపింది. స్థానిక జీఎస్ఎల్ దంత వైద్యకళాశాలలో శనివారం రాత్రి జరిగిన కమ్మ సమావేశంలో డాక్టర్ గన్ని భాస్కరరావు, బొప్పన బ్రహ్మజీరావు, మార్ని వాసు తదితరులు రామోజీరావు జీవిత విశేషాలను వివరించారు. ఆయన మృతి వల్ల ఏర్పడిన కష్టం నుంచి లోటు నుంచి త్వరగా కోలుకోవాలని ఈనాడు గ్రూపు సంస్థల అధికారులకు సిబ్బందికి విజ్ఞప్తి చేశారు.

రంగంపేట: మండలంలోని వడిశలేరులో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ల గోవింద్ తమ పార్టీ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పించారు. మీడియా రంగంలోనే ఒక సంచలనం సృష్టించారన్నారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో టీడీపీ నాయకులు రామోజీరావు మృతికి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆదిరెడ్డి వాసు

అనపర్తి: రామోజీరావు మృతి పట్ల ఎమ్మెల్యే ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. స్థానిక ఎన్డీయే కార్యాలయంలో జరిగిన ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. రామోజీరావు అనేక రంగాల్లో ప్రజా సేవలందించారని, రామోజీ ఫిల్మ్‌సిటీ ద్వారా ప్రపంచ కీర్తిని ఆర్జించారన్నారు. ఆయన మృతి తెలుగు ప్రజలకు తీరని లోటని అన్నారు.

కోరుకొండ: కోరుకొండ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద రామోజీరావుకు టీడీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో మాతా సీతారాముడు, కాళ్ల శ్రీరాములు, కంచర్ల వెంకటరమణ, కొచ్చెర్ల చిన్నారావు, జనసేన నాయకులు తాటికొండ బుజ్జి, చెలగంశెట్టి శివ, మాతా ప్రభు, గోకరకొండ సుబ్రహ్మణ్యం, ఎం.రామకృష్ణ, ఎస్.శివ, గణేష్, ఏసుబాబు, పాల్గొన్నారు. బూరుగుపూడి టీడీపీ కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొడ్డు వెంకటరమణచౌదరి, ఎమ్మెల్యే విజేత బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో రామోజీరావుకు చిత్రపటానికి నివాళులర్పించారు. రామోజీరావు జర్నలిజంలో ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకునే వారని, అటు వ్యాపార రంగంలో, ఇటు మీడియా రంగంలో నైతిక, సామాజిక విలువలు పాటిస్తూ ఎదిగిన తీరు అపూర్వమన్నారు. టీడీపీ నాయకులు కంటే నాగ కేశవరావు, కాండ్రేగుల కృష్ణ, మార్ని వీరాంజనేయులు పాల్గొన్నారు.



జీఎస్ఎల్‌లో మౌనం పాటిస్తున్న డాక్టర్ భాస్కరరావు తదితరులు

ఏజెన్సీ సమాచారం

రామోజీరావుకు ఘన నివాళి



రామోజీరావు చిత్రపటం వద్ద నివాలర్పిస్తున్న నాయకులు

ఎటపాక, జూన్ 8 మీడియా, చలనచిత్ర రంగంలో ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మృతి మీడియా, చలన చిత్రరంగానికి తీరనిలోటని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు అన్నారు. రామోజీరావు మృతి పట్ల శనివారం తోటపల్లి గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. మృతిపై విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చందు మాట్లాడారు. రామో జీరావు స్వయంకృషితో మీడియా రంగంలో అగ్రస్థానానికి ఎదిగారని అన్నారు. మీడియా రంగంలో రామోజీరావు పాత్ర ఎప్పటికీ మరువలేనిదని తెలిపారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి గొళ్లపల్లి అప్పలస్వామి, నాయకులు పూరేటి వెంకటేశ్వరరావు, రావి విజయ్, నలజాల వెంకన్న, వల్లభనేని వీరభద్రరావు పాల్గొన్నారు.

రామోజీకి మైత్రి మూవీ మేకర్స్ సంతాపం



రామోజీరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మైత్రి మూవీ మేకర్స్

మోతుగూడెం, జూన్ 8: మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న పుష్ప-2 చిత్ర యూనిట్ చింతూరు మండలం తులసిపాకల పరిసర ప్రాంతాలలో చిత్ర నిర్మాణం చేస్తున్న సమయంలో రామోజీఫిలింసిటీ అధినేత రామోజీరావు మృతిపై చిత్ర యూనిట్ అంతా దిగ్భ్రాంతి చెందారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ చిత్ర యూనిట్ షూటింగ్ చిత్రీకరణ నిలిపివేసి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తూ కొద్ది నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సీనియర్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కేవీవీ బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పత్రికారంగం నుంచి వివిధ వాణిజ్య వ్యాపార రంగంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానంతో ఉన్నత స్థితికి ఎదిగారని చిత్ర రంగానికి అణువుగా ఉండేలా ఒక ఫిలింసిటీని నిర్మాణం చేశారని, లక్షల మందికి ఆయన ఉపాధి కల్పించి జీవనభృతికి మార్గదర్శకుడయ్యారని అలాంటి మహనీయుడు మృతి తీరని లోటు అన్నారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ చంద్రశేఖర్, డీఓపీ దేవరాజన్, ఫైట్ మాస్టర్ డ్రాగన్ ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీరామ్, అసోసియేట్ డైరెక్టర్ ప్రసాద్, మేనేజర్ శ్రీనుప్రసాదు తదితరులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

ఈనాడు రామోజీరావుకు టీడీపీ నివాళులు



రామోజీరావుకు నివాళులర్పిస్తున్న నాయకులు

దేవీపట్నం, జూన్ 8: ఈనాడు అధినేత చెరుకూరి రామోజీరావుకు దేవీపట్నం మండల టీడీపీ నాయకులు శనివారం నివాళులర్పించారు. దేవీపట్నం పంచాయతీ ఇందుకూరు 1 ఏనుగులగూడెం ఆర్అండ్ఆర్‌కాలనీలో మండల ప్రధాన కార్యదర్శి మట్ట మెహెర్‌బాబాగౌడ్, దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజామణి ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఎంతోమందికి ఉపాధి కల్పించిన మహనీయుడు, పాత్రికేయ రంగంలో అంచెలంచెలుగా ఎదిగి మీడియాలో కొత్త ఒరవడిని తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో నాయకులు నగేష్, మాగాపు బాబురావు, ముచ్చు నాగేశ్వరరావు, త్రిమూర్తులు, లంకా హరిశ్చంద్రుడు, మాజీ సర్పంచ్ కందికొండ గౌరీశ్వరి, మల్లేష్, వార్డు మెంబర్ సత్య, రేలంగి రాంబాబు, గాదల పెదసుబ్బారావు, చినసుబ్బారావు, సింహాద్రి, సత్యనారాయణ, మట్టా మధు, తుర్రం సుబ్బారావు, చౌదరి, నాగరాజు, భద్రం, వెంకన్నదొర పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర నాయకులను కలిసిన ఎమ్మెల్యే విజేత



టీడీపీ రాష్ట్రాధ్యక్షుడు అచ్చెన్నాయుడికి బొకే ఇస్తున్న ఎమ్మెల్యే శిరీష

రాజవొమ్మంగి/రంపచోడవరం, జూన్ 8: టీడీపీ రాష్ట్ర అధ్యక్షు డు అచ్చెన్నాయుడిని, టీడీపీ నేత నక్కా ఆనందబాబును రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి దంపతులు శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత తొలిసారి మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి, ఆమె భర్త తెలుగు యు వత నియోజకవర్గ అధ్యక్షుడు మఠం విజయభాస్కర్ టీడీపీ సీనియర్ నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడికి నియోజకవర్గ పరిస్థితులను విజయభాస్కర్ వివరించారు.

వడ్డిగూడెంలో విద్యుత్ మోటార్లు ఏర్పాటు

- జమాల్‌ఖాన్ చారిటబుల్ ట్రస్టు చేయూత



విద్యుత్ మోటార్లు అందజేస్తున్న దృశ్యం

వరరామచంద్రాపురం, జూన్ 8: జమాల్‌ఖాన్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మండల పరిధిలోని గోదావరి వరద ముంపు గ్రామమైన వడ్డిగూడెం గ్రామస్తులకు విద్యుత్ మోటార్లను అందజేశారు. ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్‌ఖాన్ శని వారం రూ.77 వేల విలువైన విద్యుత్ తాగునీటి మోటార్లను జడ్పీటీసీ సభ్యులు వాళ్ల రంగారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు ఆచంటి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు సమక్షంలో గ్రామస్తులకు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతమూడు రోజుల క్రితం వడ్డిగూడెం గ్రామంలో పర్యటించినప్పుడు గ్రామస్తులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. అందుకు స్పందించిన ఆయన శనివారం ఆ గ్రామానికి విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేశారు. గ్రామస్థులు జమాల్‌ఖాన్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు సెక్రటరి ఎండి ఇమ్రాన్‌ఖాన్, ముత్యాల చంద్రశేఖర్, ముత్యాల రమేష్, సర్ప రాజ్, ట్రస్టు సభ్యులు ఎస్‌కె షాజహాన్, రియాజ్, ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించాలి

- ఇన్‌చార్జి డీసీహెచ్ఎస్ కృష్ణారావు



పనులను పరిశీలిస్తున్న డీసీహెచ్ఎస్ కృష్ణారావు

రంపచోడవరం, జూన్ 8: ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించాలని ఇన్‌చార్జి డీసీహెచ్ఎస్ కృష్ణారావు అన్నా రు. శనివారం ఆయన స్థానిక ఏరియా ఆసుపత్రిలో నిర్మిస్తున్న నూతన భవన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రోగులకు అందిస్తున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ కె.లక్ష్మి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

కెనాల్ రోడ్డుకు సత్వర మరమ్మతులు చేపడతాం

- ఆర్అండ్‌బీ అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే విజేత నల్లమిల్లి

అనపర్తి, జూన్ 8: సామర్లకోట వేమగిరి కెనాల్ రోడ్డులో ప్రయాణికుల ఇబ్బందులను తొలగించేందుకు సత్వర మరమ్మతులు చేపడతామని ఎమ్మెల్యే విజేత నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న ప్రధాన రోడ్ల స్థితిగతులపై శనివారం ఆర్అండ్‌బీ అధికారులతో అనపర్తి పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కెనాల్ రోడ్డుతోపాటు రంగంపేట-సింగంపల్లి రోడ్డు మరమ్మతులకు ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నల్లమిల్లి మాట్లాడుతూ కెనాల్ రోడ్డు నిర్మాణానికి సుమారుగా రూ.600 కోట్ల నిధులు అవసరమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కృషి, ఎంపీ పురందేశ్వరి సహకారంతో రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ఇదిలా ఉండగా అనపర్తి పంచాయతీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడారు. సర్పంచ్ వారా కుమారి దళిత మహిళని చిన్న చూపు చూసినా, గౌరవ మర్యాదలు ఇవ్వకున్నా ఉపేక్షించేది లేదన్నారు. సర్పంచ్‌ను తన కుర్చీలో కాకుండా వేరే గదిలో కుర్చీ వేయడం, ఆమె స్థానంలో నాయకులు కూర్చుని అజమాయిషీ చేయడం ఇక చెల్లదన్నారు. బయటి వ్యక్తుల ప్రమేయానికి కాలం చెల్లిందని ఇప్పటి వరకు పంచాయతీలో జరిగిన అక్రమాలను వెలికితీస్తామని హెచ్చరించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ వారా కుమారి, నాయకులు తమలంపూడి సుధాకరరెడ్డి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, సత్తి దేవదానరెడ్డి, భాని, మల్లిడి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



అనపర్తిలో ఆర్అండ్‌బీ అధికారులతో సమీక్షిస్తున్న నల్లమిల్లి

బీజేపీలో చేరిన రామవరం వైసీపీ సర్పంచ్

మండలంలోని రామవరం వైసీపీ సర్పంచ్ గిరిడా గంగాభవాని, రాజు దంపతులు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. వారితోపాటు ఇద్దరు వార్డు మెంబర్లు సహా యాభై కుటుంబాల వారు బీజేపీలో చేరారు. వీరందరికీ రామకృష్ణారెడ్డి జెండాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామాభివృద్ధిలో పంచాయతీ పాలకవర్గానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో తేనెల శ్రీనివాస్, చింతా సురేష్‌రెడ్డి నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

రామకృష్ణారెడ్డిని కలిసిన నాయకులు

బిక్కవోలు/రంగంపేట, జూన్ 8: ఎమ్మెల్యే విజేత రామకృష్ణారెడ్డిని రామకృష్ణారెడ్డిని శనివారం ఎన్డీయూ బిక్కవోలు మండల నాయకులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. భామిరెడ్డి, ఈశ్వరరెడ్డి, లక్ష్మీనారాయణ, సురేంద్రకుమార్, దుర్గారావు, సుబ్బారావు, బుల్లబ్బాయి, జెఎస్. ప్రసాద్ తదితరులున్నారు. అలాగే బిక్కవోలు ఎస్ఐ పి.బుజ్జిబాబు, ఇళ్లపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం పప్పు శ్రీనివాసరెడ్డి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. అలాగే రంగంపేట మండలం సుభద్రంపేట తదితర గ్రామాల టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు రామవరం వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. పూలమాలలతో సత్కరించారు. అలాగే మండలంలోని పోలీసు, రెవెన్యూ అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

అనారోగ్యంతో జక్కంపూడి చిన్ని మృతి



రాజమహేంద్రవరం సిటీ, జూన్ 8: మాజీ మంత్రి దివంగత జక్కంపూడి రామ్మోహనరావు సోదరుడు జక్కంపూడి చిన్ని (63) అనారోగ్యంతో మరణించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. జక్కంపూడి రామ్మోహనరావు ఐదుగురు సోదరుల్లో చిన్ని మూడో వారు. ఆయన రామోహ్మనరావు వెంటే ఉండేవారు. నారాయణపురంలో ఆయన నివాసంలో చిన్ని పార్థివ దేహానికి జక్కంపూడి విజయలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, జక్కంపూడి గణేష్, మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్, నిడదవోలు ఎమ్మెల్యే కందుల దుర్గేష్ నివాళులర్పిం చారు. కోటిలింగాలపేట కైలాసభూమిలో అంత్యక్రియలు జరిగాయి.

'బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలి'

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 8: సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయం సాధించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తిలక్‌రోడ్డులోని బీసీ సంఘ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షుడు సానబోయిన రామారావు మాట్లాడారు. బీసీల సంక్షేమానికి కూటమి ప్రకటించిన సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులైన బీసీలంతా ఏకతాటిపైకి నిలిచి విజయాన్ని అందించారని చెప్పారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34శాతం రిజర్వేషన్లు కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు బత్తిన ప్రసాద్, బత్తిన ఏడుకొండలు, మట్టపర్తి సత్యనారాయణ, బి సత్యవెంకట ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉచిత చిత్రలేఖన శిక్షణ

రాజమహేంద్రవరం కల్చరల్, జూన్ 8: కళలు విద్యార్థుల మనోవికాసానికి ఎంతో దోహదం చేస్తాయని.. వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని దామెర్ల ఆర్ట్ అకాడమి కార్యదర్శి పీవీఎస్.కృష్ణా రావు అన్నారు. దామెర్ల రామారావు మెమోరియల్ ప్రభుత్వ ఆర్ట్ గ్యాలరీ ప్రాంగణంలో మనం ఆర్ట్ అకాడమి 40 రోజుల పాటు నిర్వహించిన ఉచిత వేసవి చిత్రలేఖన తరగతుల ముగింపు సభలో శనివారం ఆయన మాట్లా డారు. విద్యార్థులు చదువుతో పాటు కళలను కూడా పెంపొందిచుకోవాలని హితవు పలికారు. వివిధ ప్రాంతాల నుంచి 200 మంది విద్యార్థులు హాజరైనట్టు అకాడమీ వ్యవస్థాపకుడు ఇజ్జిన వినోద్‌కుమార్, ఇజ్జన నవీనకుమారి తెలిపారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ ఎ.చంద్ర పద్మావతి, కె.స్వామి, టీవీవీ స్వామి, పి.శ్రీవిద్య, జేవీ.సూర్యప్రకాష్, గ్యాలరీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌కేవీటీ మహిళా కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభం

రాజమహేంద్రవరం కల్చరల్, జూన్ 8: శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పలు కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ పి.రాఘవకుమారి తెలిపారు. బీఏ ఆనర్స్(స్పెషల్ తెలుగు), ఎకనమిక్స్, పాలిటిక్స్, బీఎస్సీ(ఆనర్స్), మ్యాథమెటిక్స్, కెమిస్ట్రీ,బోటనీ, జువాలజీ, కంప్యూటర్స్, బీ.కాం.(ఆనర్స్), కంప్యూటర్ అప్లికేషన్స్ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ నెల 18వ తేదీ నుంచి ఆన్‌లైన్ అడ్మిషన్లు ప్రారంభిస్తున్నామన్నారు.

మాజీ ఎంపీ భరత్‌రామ్ సంస్కార హీనుడు

టీడీపీ 10వ డివిజన్ ఇన్‌చార్జి వాసిరెడ్డి

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 8: రాజమహేంద్రవరం మాజీ ఎంపీ భరత్‌రామ్ సంస్కార హీనుడని టీడీపీ 10వ డివిజన్ ఇన్‌చార్జి వాసిరెడ్డి బాబి ధ్వజమెత్తారు. తిలక్ రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న అలజడులన్నింటికి వైసీపీ అధికారంలో ఉండగా చేపట్టిన విధానాలే కారణమన్నారు. మోరంపూడి ఫ్లయ్ ఓవర్ వంతెన శిలాఫలకం ధ్వంసం ఘటనకు సంబంధించి భరత్ రామ్ చేసిన వ్యాఖ్యలపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గతంలో అదే వంతెన నిర్మాణానికి టీడీపీ హయాంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ధ్వంసం చేసిన ఘటన గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావుకు చెప్పు చూపించి నీ కుసంస్కారాన్ని చాటుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. ఐదేళ్ల భరత్ రామ్ వల్ల కలిగిన బాధ ఆవేదన చాలా ఉందన్నారు. తమవి ప్రతీకార చర్యలు కాదన్నారు. సమావేశంలో టీడీపీ ఎస్సీసెల్ అధ్య క్షుడు చాపల చిన్నరాజు,నాయకులు రేగేటి సూరిబాబు, పంచికట్ల శివప్ర సాద్, వాసంశెట్టి బుజ్జి, పండూరి శివ, లంకలపల్లి శేషు, డియో సాయి పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకున్న కూటమి నాయకులు

రంగంపేట, జూన్ 8: సార్వత్రిక ఎన్నికల్లో అనపర్తి ఎమ్మెల్యేగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విజయం సాధిస్తే మండలంలోని కొత్తవీరంపాలెం నుంచి బలభద్రపురం వేంకటేశ్వరస్వామి గుడికి కాలినడకన దర్శనానికి వస్తామని టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు మొక్కుకున్నారు. రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో శనివారం 200 మంది కాలినడకన బలభద్రపురం వెళ్లి మొక్కు తీర్చుకున్నారు. గుడికి రామకృష్ణారెడ్డి సతీమణి మహాలక్ష్మీ, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ల గోవింద్ వచ్చారు.

వెంకన్నను దర్శించిన ఎమ్మెల్యే విజేత వేగుళ్ల

అనపర్తి, జూన్ 8: సార్వత్రిక ఎన్నికల్లో నాలుగో సారి మండపేట ఎమ్మెల్యేగా విజయం సాధించిన వేగుళ్ల జోగేశ్వరరావు శనివారం అనపర్తి కెనాల్ రోడ్డులోని వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కు చెల్లించుకున్నారు. ఎన్నికల ముందు స్వామిని దర్శించుకున్న ఆయన విజయం సాధిస్తే స్వామిని దర్శించుకుంటానన్న మొక్కును ఆయన చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వేగుళ్లకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట నల్లమిల్లి వీర్రెడ్డి తదితరులున్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



బిక్కవోలు, జూన్ 8: పందలపాక ఉన్నత పాఠశాలలో 2000-2001 విద్యా సంవత్సరంలో చదుకున్న విద్యార్థులు శుక్రవారం రాత్రి పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ పాఠశాలలో చదువుకుని దేశ, విదేశాల్లో స్థిరపడిన వారంతా తమ ఉన్నతికి కారణమైన ఆనాటి గురువులను సత్కరించుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి అల్లరి చేష్టలను, మధురానుభూతులను గుర్తు చేసుకున్నారు. ఆనందంగా గడిపారు. అనంతరం పాఠశాల హెచ్ఎం చిర్ల శ్రీనివాసరెడ్డి, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కోనాల సత్తిరాజులతో కలసి సహపంక్తి భోజనాలు చేశారు.

ఎన్జీటీ నిబంధనల మేరకే ప్రజావేదిక ధ్వంసం: భరత్

రాజమహేంద్రవరం, జూన్ 8(ఆంధ్రజ్యోతి): నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) నిబంధనలకు విరుద్ధంగా ఉందనే ప్రజావేదిక నేలమట్టం చేశారని మాజీ ఎంపీ భరత్‌రామ్ సెలవిచ్చారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మోరంపూడి ఫ్లయ్‌ఓవర్ వద్ద శిలాఫలకం ధ్వంసం ఆవేదన కలిగిస్తోందన్నారు. ప్రజల విశ్వాసం, అభిమానం సంపాదించలేకపోయామన్నారు. ప్రజలను ఆశా జీవులుగా అభివర్ణించారు.

'వైసీపీ పాలనపై శ్వేతపత్రం విడుదల చేయాలి'

దివాన్‌చెరువు, జూన్ 8: వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనపై శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు కందుల బాబూరాయుడు త్వరలో పరిపాలనా పగ్గాలను చేపట్టబోయే టీడీపీ అధినేత చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఇక్కడ విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. అభివృద్ధి కార్యక్రమాల జాడలు మాత్రం ఎక్కడా కానరావడం లేదన్నారు. నూతన సర్కారు కొలువు తీరిన వెంటనే ఈ మేరకు చర్యలు తీసుకొని శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు.

రేషన్ వాహనంపై జగన్ బొమ్మా!

చించేసిన కృష్ణునిపాలెం గ్రామస్థులు



రేషన్ వాహనంపై జగన్ బొమ్మ తొలగిస్తున్న కృష్ణునిపాలెం గ్రామస్థులు

గోకవరం, జూన్ 8: వైసీపీ ప్రభుత్వాన్నే కాదు, జగన్ బొమ్మ కనిపించినా ప్రజలు ఛీత్కరించుకుంటున్నారు. ఐదేళ్ల భరించిన జగన్‌ను ఇంక భరించలేమంటూ బహిరంగంగానే విమర్శలకు దిగుతున్నారు. ఆయన జ్ఞాపకాలు కూడా వద్దంటున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రోజులు గడుస్తున్నప్పటికీ మాజీ సీఎం జగన్ బొమ్మ ఉన్న రేషన్ వాహనంలో ఇంకనూ సరుకులు ఇవ్వడమేమిటని ప్రజలు తిరగబడ్డ సంఘటన గోకవరం మండలం కృష్ణునిపాలెంలో శనివారం జరిగింది. గ్రామంలోని ఎస్సీ పేటలో రేషన్ ఇచ్చేందుకు ఎండీయూ వాహనం వెళ్లింది. దీంతో వినియోగదారులు వాహనం చుట్టూ మూగారు. వాహనంపై మాజీ సీఎం జగన్ బొమ్మను చూసి ఛీదరించుకున్నారు. వెంటనే చేతులతో చించేసారు. ఇంకా వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉందనే భ్రమలో స్థానిక అధికారులు ఉన్నారా అంటూ మండిపడ్డారు. పబ్లిసిటీ పిచ్చితో కోట్లాది రూపాయలను జగన్ వృధా చేసారని ఇంక ఆ పప్పులు ఉడకవంటూ హెచ్చరించారు.

నెహ్రూకు మంత్రి పదవి దక్కాలంటూ మొక్కు

తంటికొండ వెంకన్నకు 500 కొబ్బరికాయలు కొట్టిన అభిమాని

గోకవరం, జూన్ 8: కూటమి ఎమ్మెల్యే విజేత జ్యోతుల నెహ్రూకు మంత్రి పదవి దక్కాలంటూ మండలంలోని గాదెలపాలెం గ్రామానికి చెందిన గండిబోయిన అప్పారావు తంటికొండ వెంకన్నకు శనివారం 500 కొబ్బరికాయలు కొట్టాడు. టీడీపీ సీనియర్ నాయకుడు గల్లా రాము అనుచరుడైన అప్పారావు ఎమ్మెల్యే నెహ్రూ వీరాభిమాని. ఇటీవల జరిగిన ఎన్నికల్లో నెహ్రూ అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో ఆయనకు మంత్రి వర్గంలో చోటు దక్కాలంటూ స్వామివారికి కొబ్బరికాయలు కొట్టి అభిమానాన్ని చాటుకున్నాడు.

రంగంపేట సర్వసభ్య సమావేశం వాయిదా

రంగంపేట, జూన్ 8: ఈ నెల 11న రంగంపేట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించవలసిన మండల సర్వసభ్య సమావేశం అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్టు ఎంపీడీవో బి.శ్రీరామరాజు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. నిర్వహణ తేదీ తదుపరి తెలియజేస్తామన్నారు.

సినిమా గైడ్

(రాజమహేంద్రవరం)

శ్యామల	: సత్యభామ
సూర్యామినీ	: ముంజ్యా
సూర్యాప్యాలస్	: బ్యాడ్ బాయ్స్
స్వామి	: భజే వాయువేగం
శివజ్యోతి	: రక్షణ
అనుశ్రీ(సాయికృష్ణ)	: మనమే
రాజా	: బ్యాడ్ బాయ్స్
ఊర్వశి	: ఆ ఒక్కటీ అడక్కు
రంభ	: లవ్ మీ, ప్రేమించొద్దు
మేనక	: బాక్
అప్సర	: గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి
కుమారి	: గంగం గణేశా
వీఎస్ మహల్(నామవరం):	గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి
మురళీకృష్ణ(ధవళేశ్వరం):	గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి
వెంకటసూర్య(కడియం)	: మనమే
సత్యగౌరి (అనపర్తి)	: బాక్
సూర్యశ్రీ (అనపర్తి)	: ఆ ఒక్కటీ అడక్కు
ఫార్చ్యూన్ సినిమాస్(రాజానగరం):	మనమే
రామకృష్ణ(కోరుకొండ)	:
గీతాసినిమాస్ (సీతానగరం)	:
శ్రీనివాస (గోకవరం)	: కృష్ణమ్మ
టీడీ సినీ మ్యాక్స్ (గోకవరం):	కింగ్‌డమ్ ఆఫ్ ద ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్
లలితామహల్(రంపచోడవరం)	: గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి
నవయుగ(చింతూరు)	: ఆ ఒక్కటీ అడక్కు





అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం పేరవరంలో శనివారం గేమ్ చేంజర్ సినిమా షూటింగ్ జరిగింది. ఈ చిత్ర హీరో రామ్‌చరణ్ కలెక్టర్ పాత్రలో ఇలా సందడి చేశారు.

ఖర్చు చేశారా.. నొక్కేశారా!

- ఒక్కొక్క పోలింగ్ బూత్‌కు రూ.8 వేలు
- ఎన్నికల కమిషన్ విడుదల చేసిందిదే
- అదనంగా రూ.10 వేలు ఖర్చయిందట
- పంచాయతీల వారీగా బిల్లులు
- రాజమహేంద్రవరం రూరల్‌లో ఇదీ సీన్

రాజమహేంద్రవరం రూరల్, జూన్ 8 : ఎక్కడైనా నొక్కేయ్.. అవకాశం వస్తే దోచెయ్.. వైసీపీ పాలనలో ఇదీ అధికారుల తీరు.. నేటికీ ఆ తీరు మార్చుకోలేదు. సాధారణంగా ఎన్నికలకు సంబంధించిన ఖర్చులు ఎలక్షన్ కమిషన్ విడుదల చేస్తుంది. నిబంధనలకు అనుగుణంగా సంబంధిత కమిటీకి దేనికి ఎంత ఖర్చవుతుందన్న దానిపై నివేదిక విడుదల చేస్తారు. దీనిలో భాగంగా రూరల్ నియోజకవర్గం పరిధిలో ఎన్నికల రోజు పోలింగ్ నిమిత్తం అయిన ఖర్చుకు పోలింగ్ బూత్ అధికారులు, సిబ్బంది భోజన, వసతి, టెంట్లకు ఒక్కొక్క పోలింగ్ బూత్‌కు రూ.8 వేలు చొప్పున ఆయా ఏఈఆర్వోల ద్వారా గ్రామ కార్యదర్శులకు పంపిణీ చేశారు. దీనిలో రూ.వెయ్యి బీఎల్‌వోలకు ఇవ్వాలంటూ పీవో గ్రూప్ మెసేజ్ పంపారు. ఇక్కడి వరకు బాగానే ఉంది. అయితే ఒక్కొక్క బూత్‌కు ఎలక్షన్ కమిషన్ పంపిణీ చేసిన సొమ్ములు సరిపోలేంటూ పంచాయతీల నుంచి ఒక్కొక్క బూత్‌కు మరొక రూ. 8 వేల నుంచి రూ.10 వేల వరకు పంచాయతీ నిధుల నుంచి అదనంగా ఖర్చులు చూపించి బిల్లులు తీసుకుంటున్నట్టు తెలిసింది. ఆదే విషయాన్ని పరోక్షంగా ఆయా పంచాయతీ అధికారులే చెబుతున్నారు. పోలింగ్ రోజున పోలింగ్ అధికారులు, సిబ్బందికి ఏ లోటు రాకుండా చూడాలంటూ ఉన్నతాధికారులు చేటభారతం అంత మెనూ ఇచ్చి సమావేశాలు పెట్టి ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఖర్చు పెట్టాల్సి వచ్చిందని కొంతమంది కార్యదర్శులు చెబుతూ తలలు పట్టుకుంటున్నారు. రూరల్ నియోజకవర్గం పరిధి రాజమహేంద్రవరం రూరల్, కడియం, నగరం పరిధిలో 243 బూత్‌లు ఉన్నాయి. రూరల్ మండల పరిధిలో 10 గ్రామాలతో పాటు కడియం మండల పరిధిలో వేమగిరి, నగరపాలక సంస్థలో వార్డులకు ప్రత్యేకాధికారులు కావడంతో ప్రజాధనాన్ని పక్కదారి పట్టించారని పలువురు విమర్శిస్తున్నారు. జిల్లాలో ఈ ఒక్క నియో జకవర్గంలోనే ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిధులు ఎందుకు సరిపోలేదని ప్రశ్నిస్తున్నారు.

పోలింగ్ బూత్‌ల నిర్వహణ ఖర్చు పెరిగింది..

ఒక్కొక్క బూత్ నిర్వహణకు మొదటగా రూ.3 వేలు మాత్రమే మంజూరు చేశారు. నిర్వహణ ఖర్చు సరిపోదంటూ పీవోను అడిగిన మీదట మరో రూ.5 వేలు మంజూరు చేశారు. ఆపై డిమాండ్ చేసి అడిగేందుకు ధైర్యం సరిపోలేదు. అయితే నిర్వహణ ఖర్చు ఎలక్షన్ కమిషన్ ద్వారా మంజూరైన సొమ్ముల కంటే అధికంగా ఖర్చుచేసినట్టు ముఖావంగా చెప్పారు.

- శ్రీనివాసరావు,రూరల్ ఏఈఆర్వో



అక్షర సూరీడుకి..అశ్రునివాళి..

ప్రతి రోజూ ఈనాడు అంటూ పలకరించే అక్షరసూరీడు ఇకలేడు.. ఇక సెలవంటూ తిరిగిరాని లోకాలకు తరలిపోయాడు.. అందరినీ శోక సంద్రంలో ముంచేశాడు.. ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు.. ఈ వార్త జిల్లా వ్యాప్తంగా దావానంలా వ్యాపించడంతో అటు నాయకులు.. ఇటు సాధారణ ప్రజానీకం దిగ్భ్రాంతి చెందారు. ఎమ్మెల్యే విజేతలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, ముప్పిడి వెంకటేశ్వరరావు, పారిశ్రామికవేత్త పెండ్యాల అచ్చిబాబు తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

కేంద్ర కేబినెట్‌లో పురందేశ్వరి?



- బీజేపీ వర్గాల్లో విస్తృత ప్రచారం
- రెండు రోజులుగా ఢిల్లీలోనే ఆమె
- బయలుదేరి వెళ్లిన నేతలు
- నాయకుల బసకు ఏర్పాట్లు
- జిల్లా వాసుల ఎదురుచూపులు
- నేడు మోదీ ప్రమాణస్వీకారం

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)


ఎన్‌టీఆర్ కుమార్తె.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు.. రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి పురందేశ్వరి విజయం సాధిస్తే కేంద్ర మంత్రి పదవి ఖాయమని ఆంధ్రజ్యోతి ముందే చెప్పింది.ప్రస్తుతం అదే జరుగుతోంది. రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరికి కేంద్ర కేబినెట్‌లో బెర్త్ ఖాయమైనట్టు పార్టీ వర్గాల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఆదివారం రాత్రి 7 గంటల తర్వాత ప్రధానమంత్రిగా మోదీ ప్రమాణస్వీకారం చేయనున్నారు.తర్వాత మంత్రులు ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ సమయంలోపు శాఖల కేటాయింపు జరిగే అవకాశం ఉంది. ఆమెకు కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ కానీ, పెట్రోలియం శాఖ గానీ వచ్చే అవకాశం ఉన్నట్టు ప్రచారం జరుగుతుంది. పురందేశ్వరి భర్త దగ్గుబాటి వెంకటేశ్వరరావు శనివారం మధ్యాహ్నం రాజమహేంద్రవరం నుంచి బయలుదేరి వెళ్లారు. కానీ ఇక్కడ ఆమెకు మంత్రి పదవి విషయమై అధికారికంగా ఎవరూ ధ్రువీకరించలేదు.ఇదిలా ఉండగా పురందేశ్వరి పిలుపు మేరకు రాష్ట్రం నలుమూలల నుంచి, జిల్లా నుంచి అనేక మంది నాయకులు ఢిల్లీ వెళ్లినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రెండు రోజులుగా ఆమె ఢిల్లీలోనే ఉన్న సంగతి తెలిసిందే. రాష్ట్రం వెళ్లిన నేతల బసకు వీలుగా ఢిల్లీలోని వివిధ హోటళ్లలో రూమ్‌లు కూడా బుక్ చేశారు. రాజమండ్రి లోక్‌సభ చరిత్రలో ఇంతవరకూ ఎవరికీ రానంత మెజార్టీ ఆమెకు లభించిన సంగతి తెలిసిందే. ఏకంగా 2,39,139 ఓట్ల మెజార్టీ లభించింది.పైగా ఆమె ఎన్టీఆర్ కూతురు కావడంతో ప్రజల్లో అభిమానం పెరిగింది. జిల్లా ప్రజలంతా ఆమెకు మంత్రి పదవి వస్తుందనే ధీమాతో ఉన్నారు. ఆమె ద్వారా చారిత్రక రాజమహేంద్రవరం అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నారు.

పౌల్ట్రీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా కోమట్లపల్లి

7

ఫ్యాన్ కింద.. లెగండి!?

నామినేటెడ్ పదవులు రద్దు



(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

అధికారం మారింది.. నిన్నటి వరకూ వైసీపీ రాజ్యం.. నేడు కూటమి రాజ్యం.. ఎవరు అధికారంలో ఉంటే ఆయా పార్టీ నేతలకు నామినేటెడ్ పదవులు కట్టబెడతారు.. అధికారం మారిందా నామినేటెడ్ పదవులూ గోవిందా.. ప్రస్తుతం కూటమి అధికారంలోకి రావడంతో నామినేటెడ్ పదవులను రద్దు చేస్తూ జీవో విడుదలైంది.ఈ నేపథ్యంలో వైసీపీ నేతలు నామినేటెడ్ పదవులకు రాజీనామాలు చేస్తున్నారు. అయితే కొందరు మాత్రం వేచిచూస్తున్నారు. అవకాశం ఉంటే గోడ దూకేయవచ్చనే దిశగా ప్రయత్నాలు ఆరంభించారు. దీంతో రాజకీయం రసవత్తరంగా మారింది.



రాజీవ్ కృష్ణ | ఎం. షర్మిళారెడ్డి | చందన నాగేశ్వర్ | రౌతు సూర్యప్రకాశరావు

- నామినేటెడ్ పదవులపై సీఎస్ నీరబ్ కుమార్ ఉత్తర్వులు
- రాజీనామాల బాట పడుతున్న వైసీపీ నాయకులు
- దేవాలయ కమిటీలు..సొసైటీలు..కార్పొరేషన్లు అన్నీ రద్దు
- రాజీనామాలు సమర్పించిన చందన, రాజీవ్‌కృష్ణ?
- అదే బాటలో రౌతు, షర్మిళారెడ్డి..మరికొందరు

నామినేటెడ్ పదవులన్నీ రద్దు..

జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో నామినేటెడ్ పదవుల్లో ఉన్న నేతలకు పొమ్మనకుండా పొగబెట్టే పనిలో కూటమి నేతలు ఉన్నారు. గత కొన్నేళ్లుగా మార్కెట్ కమిటీ ఛైర్మన్లు, ఆయా నియోజకవర్గాల పరిధిలోని దేవస్థానాలు, సత్రాల ఛైర్మన్లు, వివిధ కమిటీల్లో కీలక పదవుల్లో ఉన్న నేతలకు సహాయ నిరాకరణ కొనసాగించాల్సిందిగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు మౌఖిక ఆదేశాలు ఇస్తున్నారు. దీంతో జిల్లా వ్యాప్తంగా నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారికి అధికారులు సహకారమందించే పరిస్థితులు లేవు. ఈ నెల 12వ తేదీన చంద్రబాబునాయుడు కూటమి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత అధికారికంగా పాలకపక్షాలన్నింటినీ రద్దుచేసే అవకాశం ఉంది. ఇప్పటికే అన్ని కార్పొరేషన్లు, ఇతర సంస్థలకు సంబంధించి నామినేటెడ్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, సభ్యుల రాజీనామాలను తీసుకోవాలని వెంటనే వాటిని ఆమోదించాలని అన్ని శాఖల కార్యదర్శులకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్‌ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. కొందరు ఆవేశ పూరితంగా ఆయా ప్రాంతాల్లో పనిచేస్తున్న మార్కెట్ కమిటీ ఛైర్మన్లు, దేవస్థానాల పాలకమండళ్ల హయాంలో జరిగిన అక్రమాలపై కూడా విచారణలు జరపాలని ఎమ్మెల్యేలపై ఒత్తిళ్లు పెంచుతున్నారు.

రాజీనామాల బాటలో నేతలు..

వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో నియమించిన ఛైర్మన్ పదవులకు, సభ్యులకు త్వరలోనే ప్రభుత్వం మంగళం పాడనుంది. జిల్లాలో ప్రధాన పదవులు రెండు ఉన్నాయి. జిల్లాలో వందల సంఖ్యలో నామినేటెడ్ పదవులున్నాయి.పలు కార్పొరేషన్ ఛైర్మన్, డైరెక్టర్ల పదవులు.. రాష్ట్ర బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్మన్, ఏపీ హౌసింగ్ ఛైర్మన్, రుడా ఛైర్మన్ తదితర పదవులు ఉన్నాయి. రాష్ట్ర బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఉన్న ప్రముఖ వస్త్ర వ్యాపారి చందన నాగేశ్వర్ శనివారం రాజీనామా చేశారు. ఆయన ఎప్పటి నుంచో రాజీనామా చేయాలని చూస్తున్న సంగతి తెలిసిందే. మొదట రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఇస్తామని చెప్పి ఆయన చేత రూ.కోట్లు ఖర్చు పెట్టించారు. చివరకు ఆయనను పక్కన పెట్టి మంత్రి వేణుకు టికెట్ ఇవ్వడంతో ఆయన చాలా రోజుల నుంచి మౌనంగా ఉంటున్నారు.మొదట ఆయనకు స్మార్ట్‌సిటీ ఛైర్మన్ పదవి కూడా ఇచ్చారు. కానీ అసలు ఇక్కడ స్మార్ట్ సిటీ లేకుండా ఆయనకు పదవి ఇవ్వడం పట్ల పెదవి విరిచారు. తర్వాత దానిని వదిలేశారు. గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్మన్ పదవి ఇచ్చినా ఒరిగిందేమీ లేదు. దీంతో ఎన్నికల ముందు నుంచి ఈ పదవి పట్ల ఆయన అయిష్టంగానే ఉన్నారు.ఎన్నికల్లో వైసీపీ ఘోరంగా ఓడిపోవడంతో ఆయన ఈ పదవికి రాజీనామా చేశారు. మరో ముఖ్యమైన పదవి రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (రుడా) ఛైర్మన్ పదవి. ప్రస్తుతం రుడా ఛైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సీనియర్‌నేత, ప్రముఖ వ్యాపారి రౌతు సూర్యప్రకాశరావు వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఆయన కూడా రాజీనామా పత్రాన్ని సిద్ధం చేసుకున్నారు. సోమవారం స్వయంగా రుడా అధికారులను కలిసి రాజీనామా సమర్పించనున్నారు. ప్రభుత్వ సలహాదారుగా కొవ్వూరుకు చెందిన ప్రముఖుడు రాజీవ్‌కృష్ణ వ్యవహరించారు. ఆయన కూడా ముందుగానే రాజీనామా సమర్పించినట్టు సమాచారం. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా షర్మిళారెడ్డి ఉన్నారు. ఆమె రాజీనామా చేయవలసి ఉంది. జిల్లాలో దేవస్థాన కమిటీలు చాలా ఉన్నాయి. వారు రాజీనామా బాటలో ఉన్నారు. ప్రధానంగా నిడదవోలు కోట సత్తెమ్మ ఆలయం ఉంది. ఈ ఆలయానికి వంశపారంపర్య ధర్మకర్త ఛైర్మన్‌గా కొనసాగుతారు.అయితే 8 మంది ధర్మకర్తల మండలి సభ్యులను మాత్రం ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే వారినే నియమిస్తారు. ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో ఆ ధర్మకర్తల మండలి సభ్యుల పదవీకాలం ముగిసినట్టే. ఇక జిల్లాలో దేవాలయాల్లో ఉన్న ఛైర్మన్‌లు, ధర్మకర్తల మండలి సభ్యుల పదవులన్నీ రద్దయినట్టే. మార్కెట్ కమిటీల పదవీకాలం ముగిసింది. జీవకారుణ్య సంఘం ఛైర్మన్ పదవికి బర్రె కొండబాబు రాజీనామా చేశారు. ఇంకా కొందరు చేయవలసి ఉంది. వివిధ బీసీ సంఘాల కార్పొరేషన్ ఛైర్మన్లు ఉన్నారు. వారు కూడా రాజీ నామా చేయవలసి ఉంది. వీరంతా రాజీనామా చేసిన తర్వాత ఈ పదవుల్లో కూటమి నేతలను భర్తీ చేస్తారు. జిల్లాలో రుడా ఛైర్మన్ పదవి చాలా కీలకమైనది. దీనిపై ఇప్పటికీ చాలా మంది దృష్టి పెట్టారు.

సీతానగరంలో పలువురు రాజీనామా

సీతానగరం, జూన్ 8 : రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి సీతానగరం గ్రామానికి చెందిన పెదపాటి రమేష్ బాబు (డాక్టరుబాబు) రాజీనామా చేశారు. సీతానగరం వ్యవసాయ సహకార సంఘంలోని త్రిసభ్య కమిటీలోని ఛైర్మన్ మట్ట వీరభోగ వసంతరావు, సభ్యులు మట్ట సుబ్బారావు, సిరికి వెంకట రమణ, రాపాక వ్యవసాయ పరపతి సంఘంలో ఛైర్మన్ పిచ్చుకల రవికుమార్, ముత్యాల సత్తిబాబు, మాగంటి హరిబాబు, చినకొండేపూడి సహకార సంఘం కమిటీ ఛైర్మన్ పోలినాటి రామచంద్రరావు, సభ్యులు సూర్యనారాయణ రాజు, వెంకటేశ్వరరావు, రామచంద్రపురం వ్యవసాయ పరపతి సంఘం కమిటీ ఛైర్మన్ కొండిపాటి కోటేశ్వరరావు, సభ్యులు చింతలపూడి ముత్యాలరావు, దోని లక్ష్మికాంతం తమ పదవులకు రాజీనామా చేశారు.మొత్తం మీద కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇప్పటివరకు ఆయా పదవులపై మక్కువ పెంచుకున్న టీడీపీ, జనసేన నేతలు ఫలానా మార్కెట్‌కమిటీ నాదని, ఫలానా దేవస్థానం ఛైర్మన్ నాకేనని ప్రచారాలు చేసుకోవడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఇదిలా ఉండగా జిల్లాలోని రెండో కేటగిరీకి చెందిన దేవస్థానాలకు గత ప్రభుత్వం ట్రస్టు బోర్డులను నియమించింది. ఎన్నికల ఫలితాల అనంతరం వారంతా ఆయా పదవులకు రాజీనామాలు చేస్తారని అంతా భావించారు. అయితే ఇంత వరకు ఎవరూ రాజీనామాలు ప్రకటించలేదు.త్వరలో వీరి పదవులు కూడా తొలగించి కొత్తవారికి అప్పగించే అవకాశం ఉంది.వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు వైసీపీ ప్రభుత్వం ఎన్నికల నిర్వహించకుండా తాత్సారంచేస్తూ త్రిమెన్ కమిటీలతోనే పాలన కొనసాగించింది. ప్రస్తుతం వారిని కూడా తొలగించే అవకాశం ఉంది. ఈ మేరకు ఇప్పటికే త్రిమెన్ కమిటీలపై ఒత్తిడి పెరిగింది.

కూటమి ఎమ్మెల్యే విజేతలు జనం బాట పడుతున్నారు.. ఎన్నికల్లో భాగంగా తమ తమ నియోజకవర్గాల్లో గుర్తించిన సమస్యల పరిష్కారంపై దృష్టిపెడుతున్నారు. దీనిలో భాగంగా శనివారం రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే విజేత ఆదిరెడ్డి శ్రీనివాస్ మునిసిపల్ అధికారులకు.. నిడదవోలు ఎమ్మెల్యే విజేత కందుల దుర్గేష్ వైద్యులకు పలు సూచనలు చేశారు.



11వ డివిజన్‌లో డ్రెయినేజీలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

సీజన్ సమస్యల్లేకుండా చూడండి : వాసు

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 8 : వచ్చేది వర్షాకాలం.. సీజన్‌లో నగర ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఎమ్మెల్యే విజేత ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆదేశించారు. రాజమహేంద్రవరం 11వ డివిజన్‌లో శనివారం ఆయన కార్పొరేషన్ అధికారులతో కలిసి డ్రైనేజీలను పరిశీలించారు. సమస్యలను తెలుసుకున్నారు. సమస్యలకు సత్వర పరిష్కారం చూపించాలని నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ముంపు, మురుగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన సిల్టును వెంటనే తీయించాలన్నారు. మిగిలిన పెండింగ్ పనులు సత్వరమే పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట అంకం గోపి, డివిజన్ ఇన్‌చార్జి కంటిపూడి రాజేంద్రప్రసాద్,అడబాల రాజా, రేగేటి సూరిబాబు, జాజుల గోవిందరాజులు, తోట కిరణ్, సత్యవేణి, రేలంగి శ్యామ్, గరికి రామారావు,నున్న నాగమణి, దేవి,బద్రి ,కేబుల్ ప్రభాకర్, కోర్పు రామారావు, భవానీ, బాబూరావు ఉన్నారు.



వైద్యుడితో మాట్లాడుతున్న దుర్గేష్

24 గంటలూ వైద్యం అందించండి : దుర్గేష్

నిడదవోలు, జూన్ 8 : ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలని ఎమ్మెల్యే విజేత కందుల దుర్గేష్ అన్నారు. నిడదవోలు పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆసుపత్రిలో ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలందాలన్నారు. వంద పడకల ఆసుపత్రి ప్రతిపాదనలకు సంబంధించి జరగాల్సిన పనులపై పూర్తి నివేదిక అందిస్తే వాటిని వేగవంతం చేయిస్తానన్నారు.వైద్యసేవలు 24 గంటలు ప్రజలకు అందాలన్నారు.ఆసుపత్రిలోని విభాగాలను పరిశీలించారు. ఆయన వెంట కొమ్మిన వెంకటేశ్వరరావు,తోపరాల కళ్యాణ చక్రవర్తి, వెలగన సూర్యారావు ఉన్నారు.



కొవ్వూరులో ముస్తాబైన అన్న క్యాంటీన్ వద్ద టీడీపీ నాయకులు

నేడు కొవ్వూరులో అన్న క్యాంటీన్ ప్రారంభం

కొవ్వూరు, జూన్ 8 : కూటమి ప్రభుత్వం వచ్చిందో లేదో.. మళ్లీ అన్న క్యాంటీన్లకు కళొస్తుంది. గత ఐదేళ్లుగా అన్న క్యాంటిన్లు మూతపడి ఉన్నాయి.. వైసీపీ నాయకులు అన్న క్యాంటిన్ భవనాలను నిరుపయోగంగా మార్చేశారు. అయితే కూటమి అధికారంలోకి రావడంతో అన్న క్యాంటిన్లు తెరిచేందుకు నాయకులు ఉవ్విళ్లూరుతున్నారు. జిల్లాలో తొలిసారిగా కొవ్వూరు బస్టాండ్ సెంటర్‌లో ఉన్న అన్న క్యాంటిన్‌ను ఆదివారం ప్రారంభిస్తున్నట్టు కొవ్వూరు నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో మూసివేసిన అన్న క్యాంటిన్‌ను గత రెండు రోజులుగా టీడీపీ నాయకులు శుభ్రం చేయిస్తున్నారు.దీనిలో భాగంగా శనివారం పరిశీలించారు. ఆదివారం ఉదయం 11 గంటలకు అన్న క్యాంటిన్‌ను పునః ప్రారంభిస్తున్నామన్నారు. ప్రభుత్వం అధికారికంగా అన్న క్యాంటిన్‌ను ప్రారంభించే వరకు కొవ్వూరు నియోజకవర్గ టీడీపీ నాయకులంతా కలిసి నిర్వహణ బాధ్యతలు చేపడతామన్నారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దాయన రామకృష్ణ, సూరపనేని చిన్ని, పొట్రు శ్రీనివాసరావు, మద్దిపాటి సత్యనారాయణ, సూర్యదేవర రంజిత్. తోరం నగేష్, కురుకూరి బుజ్జి, గెల్లా సురేష్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇకనైనా..తెరుస్తారా!

రైల్వే ప్రీ పెయిడ్ ఆటో బూత్ గాలికొదిలేశారు..



రాజమహేంద్రవరం, జూన్ 8(ఆంధ్రజ్యోతి): ఉన్నతాశయం.. ఉన్నతాధికా రులు..పాలకుల నిర్లక్ష్యం కారణంగా నీరుగారుతోంది.రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పోలీస్ ప్రీ-పెయిడ్ ఆటో బూత్ పట్టించుకోకపోవడంతో డంపింగ్ యార్డును తలపిస్తోంది. రాజమండ్రి రైల్వే స్టేషనుకు పగటి కంటే రాత్రి వేళల్లో ఎక్కువ సంఖ్యలో రైళ్లు వస్తుంటాయి. ప్రతి రోజూ సుమారు 120 రైళ్లు నడుస్తుండగా 10 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటా రు. పర్వదినాల్లో ఆ సంఖ్య రెట్టింపు ఉంటుంది. కోణార్క్, ముంబై కాకినాడ, సంత్రాగచి సికింద్రాబాద్, ఈస్ట్‌కోస్ట్ తదితర రైళ్లు అర్ధరాత్రి వేళల్లో వస్తుం టాయి.ఆ సమయాల్లో ప్రయాణికులు.. ముఖ్యంగా మహిళలు, చిన్న పిల్లలతో వచ్చేవారు,వృద్ధులు ఇంటికి చేరుకోవడానికి భద్రతపరంగా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉండేది. నగర శివారు ప్రాంతాలకు వెళ్లాలంటే భయపడేవారు. దీంతో ఉదయం వరకూ రైల్వే స్టేషన్‌లోనే వేచి ఉండి తెల్లారిన తర్వాత వెళ్లేవారు. ఈ పరిస్థితిని గమనించి టీడీపీ ప్రభుత్వ హయాంలో 2017 మార్చి 29న రైల్వే స్టేషన్‌లో ఆటో ప్రీపెయిడ్ బూత్ ఏర్పాటు చేశారు. దీనికి అప్పటి ఎస్పీ బి.రాజకుమారి ప్రత్యేక చొరవ చూపించారు.ఈ బూత్‌లో 24 గంటలూ పోలీసులు ఉండేవారు. ప్రయాణికులు ఆటో కోరితే పోలీసులు ఆ ఆటో నెంబరు, డ్రైవరు ఫోన్ నెంబరు తీసుకొని సీరియల్ విధానంలో పంపించేవాళ్లు.ఆయా ప్రాంతాలకు నిర్ధారిత కిరాయి ముందుగానే కంప్యూటర్‌లో పొందుపరచడం తో పోలీసులే డబ్బులు తీసుకొని ప్రయాణికులకు రశీదు ఇచ్చేవారు. దీంతో ప్రయాణికులకు భద్రతపై భరోసా ఉండేది. అర్ధరాత్రి సమయంలో ఒంటరి మహిళలు హాయిగా ఇంటికి చేరుకునేవారు. అయితే కరోనా సంక్షోభంలో ఈ బూత్ మూతపడింది.ఆ తరువాత పట్టించుకోలేదు. ఈ బూత్‌ని పునఃప్రారంభించాలని సుమారు ఏడాది కిందట 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తీసుకురావడంతో శుభ్రం చేసి హడావుడి చేశారు. కానీ తర్వాత సిబ్బంది కొరతను కారణంగా చూపుతూ మళ్లీ గాలికొదిలేశారు. ప్రస్తుతం పోలీస్ ప్రీపెయిట్ ఆటో బూత్ లోపల, బయటా చెత్తతో దుర్వాసన వస్తోంది.సదుపాయం ఉన్నప్పటికీ ఉపయోగంలోకి తీసుకురాలేకపోవడంపై ప్రయాణికులు మండిపడుతున్నారు.ఎన్‌ఎస్‌జీ-2 హోదా పొందిన ఈ స్టేషన్‌లో ప్రీ-పెయిడ్ ఆటో బూత్ డంపింగ్ యార్డుగా మారడంపై విస్తుపోతున్నారు.



రైల్వే స్టేషన్‌లో చెత్తతో నిండి ఉన్న ప్రీపెయిడ్ ఆటో బూత్

చంద్రబాబు గెలవాలని మొక్కు..

108 టెంకాయలు కొట్టి చెల్లింపు..



చాగల్లు, జూన్ 8 : వయసు 85 ఏళ్లు.. పేరు వీరవల్లి సరస్వతి.. తూర్పుగోదావరి జిల్లా చాగల్లు.. రెక్కాడితే కానీ డొక్కాడదు.. ప్రభుత్వం ఇచ్చే పింఛనే ఆధారం.. అయితే గత వైసీపీ ప్రభుత్వంలో రూ.3250 పింఛన్ అందేది.. చంద్రబాబు వృద్ధులకు రూ.4 వేలు పింఛను ఇస్తానని ఎన్నికల్లో హామీ ఇవ్వడంతో చంద్రబాబు గెలవాలని ఆశపడింది.. అంతే కాకుండా గ్రామదేవత పాటెమ్మ తల్లికి, కనకదుర్గమ్మకు కలిపి 108 కొబ్బరి కాయలు కొడతానని మొక్కుకుంది. ఎన్నికల్లో కూటమి విజయం సాధించడంతో చంద్రబాబు ముఖ్యమంత్రి కాబోతున్నారనే ఆనందంతో శనివారం ఆమె కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకుంది. రాష్ట్రం బాగుండాలని, పేదలకు, వృద్ధులకు మేలు జరగాలని, అందుకు చంద్రబాబు గెలవాలని తాను కోరిన కోరిక నెరవేరిన ఆనందంతో అమ్మవార్లకు మొక్కులు తీర్చుకున్నట్టు ఆమె చెప్పారు.

వేంకటేశ్వరుడిని దర్శించుకున్న ముప్పిడి



స్వామి చిత్రపటాన్ని ముప్పిడికి అందజేస్తున్న ఆలయ చైర్మన్ శ్రీనివాసరావు

దేవరపల్లి, జూన్ 8: దేవరపల్లిలో శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామిని శనివారం కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం మండపంలో ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అంబటి శ్రీనివాసరావు స్వామివారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను ముప్పిడికి అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే విజేత మద్దిపాటికి అభినందనలు



మద్దిపాటికి అభినందనలు తెలుపుతున్న నాయకులు

దేవరపల్లి, జూన్ 8: సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మద్దిపాటి వెంకట్రాజు విజయం సాధించడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేవరపల్లిలోని కరుటూరి ఫంక్షన్ హాలు వద్ద శనివారం సంగాయిగూడెం సర్పంచ్ కరుటూరి ఉషారాణి, పొగాకు బోర్డు రైతు సంఘం అధ్యక్షుడు కరుటూరి శ్రీనివాస్, టీడీపీ నాయకులు బ్రహ్మరాజు.. మద్దిపాటిని అభినందించారు.

చిన్నాయిగూడెం సొసైటీ అధ్యక్ష పదవికి రాజీనామా

దేవరపల్లి, జూన్ 8: సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓటమి చెందడంతో చిన్నాయిగూడెం సొసైటీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్టు గడా జగదీష్ తెలిపారు.

మద్యం సీసాలతో వ్యక్తి అరెస్టు

దేవరపల్లి, జూన్ 8: దేవరపల్లి సెబ్ స్టేషన్ పరిధిలో జరిగిన దాడుల్లో గోపాలపురం మండలం సాగిపాడులో 8మద్యం సీసాలతో ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్టు సీఐ కేవీ స్వామి తెలిపారు. దాడుల్లో ఎస్ఐ సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో జక్కంపూడి చిన్ని మృతి



రాజమహేంద్రవరం సిటీ, జూన్ 8: మాజీ మంత్రి దివంగత జక్కంపూడి రామ్మోహనరావు సోదరుడు జక్కంపూడి చిన్ని (63) అనారోగ్యంతో మరణించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. జక్కంపూడి రామ్మోహనరావు ఐదుగురు సోదరుల్లో చిన్ని మూడో వారు. ఆయన రామ్మోహనరావు వెంటే ఉండేవారు. నారాయణపురంలో ఆయన నివాసంలో చిన్ని పార్థివ దేహానికి జక్కంపూడి విజయలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, జక్కంపూడి గణేష్, మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్, నిడదవోలు ఎమ్మెల్యే కందుల దుర్గేష్ నివాళులర్పించారు. కోటిలింగాలపేట కైలాసభూమిలో అంత్యక్రియలు జరిగాయి.

'బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలి'



సమావేశంలో పాల్గొన్న బీసీ సంఘం నాయకులు

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 8: సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయం సాధించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తిలక్‌రోడ్డులోని బీసీ సంఘ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షుడు సానబోయిన రామారావు మాట్లాడారు. బీసీల సంక్షేమానికి కూటమి ప్రకటించిన సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులైన బీసీలంతా ఏకతాటిపైకి నిలిచి విజయాన్ని అందించారని చెప్పారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34శాతం రిజర్వేషన్లు కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు బత్తిన ప్రసాద్, బత్తిన ఏడుకొండలు, మట్టపర్తి సత్యనారాయణ, బి సత్యవెంకట ప్రతీప్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉచిత చిత్రలేఖన శిక్షణ

రాజమహేంద్రవరం కల్చరల్, జూన్ 8: కళలు విద్యార్థుల మనోవికాసానికి ఎంతో దోహదం చేస్తాయని.. వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లి దండ్రులపై ఉందని దామెర్ల ఆర్ట్ అకాడమి కార్యదర్శి పీవీఎస్.కృష్ణా రావు అన్నారు. దామెర్ల రామారావు మెమోరియల్ ప్రభుత్వ ఆర్ట్ గ్యాలరీ ప్రాంగణంలో మనం ఆర్ట్ అకాడమి 40 రోజుల పాటు నిర్వహించిన ఉచిత వేసవి చిత్రలేఖన తరగతుల ముగింపు సభలో శనివారం ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు కళలను కూడా పెంపొందించుకోవాలని హితవు పలికారు. వివిధ ప్రాంతాల నుంచి 200 మంది విద్యార్థులు హాజరైనట్టు అకాడమీ వ్యవస్థాపకుడు ఇజ్జిన వినోద్‌కుమార్, ఇజ్జిన నవీనకుమారి తెలిపారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ ఎ.చంద్ర పద్మావతి, కె.స్వామి, టీవీవీ స్వామి, పి.శ్రీవిద్య, జేవీ.సూర్యప్రకాష్, గ్యాలరీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌కేవీటీ మహిళా కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభం

రాజమహేంద్రవరం కల్చరల్, జూన్ 8: శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పలు కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ పి.రాఘవకుమారి తెలిపారు. బీఏ ఆనర్స్(స్పెషల్ తెలుగు), ఎకనమిక్స్, పాలిటిక్స్, బీఎస్సీ(ఆనర్స్), మ్యాథమెటిక్స్, కెమిస్ట్రీ,బోటనీ, జువాలజీ, కంప్యూటర్స్, బీ.కాం.(ఆనర్స్), కంప్యూటర్ అప్లికేషన్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ నెల 18వ తేదీ నుంచి ఆన్‌లైన్ అడ్మిషన్లు ప్రారంభిస్తున్నామన్నారు.

మాజీ ఎంపీ భరత్‌రామ్ సంస్కార హీనుడు

టీడీపీ 10వ డివిజన్ ఇన్‌చార్జి వాసిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న వాసిరెడ్డి బాబి

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 8: రాజమహేంద్రవరం మాజీ ఎంపీ భరత్‌రామ్ సంస్కార హీనుడని టీడీపీ 10వ డివిజన్ ఇన్‌చార్జి వాసిరెడ్డి బాబి ధ్వజమెత్తారు. తిలక్ రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న అలజడులన్నింటికి వైసీపీ అధికారంలో ఉండగా చేపట్టిన విధానాలే కారణమన్నారు. మోరంపూడి ఫ్లైఓవర్ వంతెన శిలాఫలకం ధ్వంసం ఘటనకు సంబంధించి భరత్ రామ్ చేసిన వ్యాఖ్యలపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గతంలో అదే వంతెన నిర్మాణానికి టీడీపీ హయాంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ధ్వంసం చేసిన ఘటన గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావుకు చెప్పు చూపించి నీ కుసంస్కారాన్ని చాటుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. ఐదేళ్లు భరత్ రామ్ వల్ల కలిగిన బాధ ఆవేదన చాలా ఉందన్నారు. తమవి ప్రతీకార చర్యలు కాదన్నారు. సమావేశంలో టీడీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు చాపల చిన్నరాజు,నాయకులు రేగేటి సూరిబాబు, పంచికట్ల శివప్రసాద్, వాసంశెట్టి బుజ్జి, పండూరి శివ, లంకలపల్లి శేషు, డియో సాయి పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి రామోజీరావు

రాజమహేంద్రవరం అర్బన్, జూన్ 8 : పాత్రికేయ రంగంపై చెరగని ముద్ర వేసిన ఈనాడు అధినేత రామోజీరావు ఇక లేరనే వార్త ప్రతి ఒక్కరినీ కంట తడిపెట్టిస్తున్నదని, సినీ రంగంలో కూడా ఎంతోమంది సామాన్య కళాకారులను పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి రామోజీరావు అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ రామోజీరావు మరణ వార్త తెలుగుజాతిని శోకసంద్రంలో ముంచి వేసిందని తెలిపారు. తెలుగు భాషకు ఆయన చేసిన సేవలు మరవలేనివని పురందేశ్వరి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

కళొచ్చింది..

» తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మలకు కొత్త రంగులు

పెరవలి/గోపాలపురం, జూన్ 8 : రాష్ట్రంలో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించడంతో ఆయా గ్రామాల్లో ఆయా పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. దీంతో పార్టీ కార్యకలాపాలను జరుపుకునేందుకు వీలుగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసుకుంటున్నారు. దీనిలో భాగంగా గ్రామాల్లో ముందు ఏర్పాటు చేసిన తెలుగుదేశం జెండా దిమ్మలకు కొత్తగా రంగులు వేసి ముస్తాబు చేస్తున్నారు. రాబోయే కాలంలో వివిధ కార్యక్రమాలు పార్టీ జెండాలను ఆవిష్కరించడానికి నాయకులు వచ్చిన సమయంలో అక్కడ వివిధ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి వీలుగా ఉండేలా టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో.. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఈ నెల 12న ప్రమాణస్వీకారం చేయనున్న సందర్భంగా గోపాపురం మండలం చిట్యాలలో టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్‌టీ రామారావు విగ్రహం వద్ద స్థూపానికి పసుపు రంగులు వేయించారు. అలాగే స్థూపంపై జై ఎన్‌టీఆర్, జై చంద్రబాబు, జై ఎమ్మెల్యే మద్దిపాటి అంటూ రంగులతో అలంకరించారు.



పెరవలి: కానూరు అగ్రహారంలో టీడీపీ జెండా దిమ్మకు రంగులు వేస్తున్న దృశ్యం



గోపాలపురం: చిట్యాలలో టీడీపీ స్థూపానికి రంగులు వేస్తున్న దృశ్యం

'వైసీపీ పాలనపై శ్వేతపత్రం విడుదల చేయాలి'

దివాన్‌చెరువు, జూన్ 8: వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనపై శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు కందుల బాబూరాయుడు త్వరలో పరిపాలనా పగ్గాలను చేపట్టబోయే టీడీపీ అధినేత చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఇక్కడ విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. అభివృద్ధి కార్యక్రమాల జాడలు మాత్రం ఎక్కడా కానరావడం లేదన్నారు. నూతన సర్కారు కొలువు తీరిన వెంటనే ఈ మేరకు చర్యలు తీసుకొని శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు.

రంగంపేట సర్వసభ్య సమావేశం వాయిదా

రంగంపేట, జూన్ 8: ఈ నెల 11న రంగంపేట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించవలసిన మండల సర్వసభ్య సమావేశం అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్టు ఎంపీడీవో బి.శ్రీరామరాజు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. నిర్వహణ తేదీ తదుపరి తెలియజేస్తామన్నారు.

ఎన్జీటీ నిబంధనల మేరకే ప్రజావేదిక ధ్వంసం : భరత్

రాజమహేంద్రవరం, జూన్ 8(ఆంధ్రజ్యోతి): నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) నిబంధనలకు విరుద్ధంగా ఉందనే ప్రజావేదిక నేలమట్టం చేశారని మాజీ ఎంపీ భరత్‌రామ్ సెలవిచ్చారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మోరంపూడి ఫ్లైఓవర్ వద్ద శిలాఫలకం ధ్వంసం ఆవేదన కలిగిస్తోందన్నారు. ప్రజల విశ్వాసం, అభిమానం సంపాదించలేకపోయామన్నారు. ప్రజలను ఆశా జీవులుగా అభివర్ణించారు.



కొవ్వూరు ప్రెస్‌క్లబ్‌లో రామోజీరావుకు నివాళులర్పిస్తున్న పాత్రికేయులు



గోపాలపురంలో సంతాపం వ్యక్తం చేస్తున్న టీడీపీ, జనసేన శ్రేణులు



నిడదవోలులో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే శేషారావు

చిరస్మరణీయుడు రామోజీరావు

» సీనియర్ పాత్రికేయుడు సూర్యరాఘవులు

» ఈనాడు సంస్థల అధినేత మృతికి సంతాపం

కొవ్వూరు, జూన్ 8: తెలుగుజాతి ఉన్నంతవరకు రామోజీరావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని, ఆయన పత్రికా రంగానికి చేసిన సేవలు ఎనలేనివని సీనియర్ పాత్రికేయుడు, న్యాయవాది కోడూరి సూర్యరాఘవులు అన్నారు. చెరుకూరి రామోజీరావు మృతికి పలువురు శనివారం సంతాం తెలిపారు. కొవ్వూరు ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సంతాప సభలో సీనియర్ పాత్రికేయులు, న్యాయవాదులు ఏలూరి గోపాలకృష్ణ, కోడూరి సూర్యరాఘవులు.. రామోజీరావు చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బూరుగుపల్లి రాఘవులు, కేసీ ఫైబర్‌నెట్ అధినేత ఘైపాల రాంబాబు, ప్రెస్‌క్లబ్ కార్యదర్శి అబ్దుల్ సూర్యప్రకాశరావు, పాత్రికేయులు గంధం బాబ్జి, గోలి వెంకటరత్నం, తోరం నగేష్, మద్దిరాల చిన సుందరరామయ్య(శర్మ), నండూరి దుర్గాప్రసాద్, గేదెల వీవీ సత్యనారాయణ, తోట అవినాష్, కె.దేవదాసు తదితరులు పాల్గొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ద్విసభ్య కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సభకు ముఖ్యఅతిథులుగా పెండ్యాల అచ్చిబాబు, ఎమ్మెల్యే విజేత ముప్పిడి వెంకటేశ్వరరావు రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పించారు. రామోజీరావు మృతి బాధాకరమన్నారు. ఈనాడు, ఈటీవీ సంస్థలతో పాటు అనేక వ్యాపార సంస్థలను స్థాపించి లక్షలాది మందికి ఉపాధి కల్పించారన్నారు. సాధారణ రైతు కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి అనేక సంస్థలను స్థాపించారన్నారు. కార్యక్రమంలో కంటమణి రామకృష్ణారావు, మద్దిపట్ల శివరామకృష్ణ, సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్, ఎంపీపీ కాకర్ల నారాయుడు, జనసేన ఇన్‌చార్జి టీవీ రామారావు, మద్దిపాటి సత్యనారాయణ, పాలడుగుల లక్ష్మణరావు, పొట్రు శ్రీనివాసరావు, అర్జిల్లి రామకృష్ణ, దాయన రామకృష్ణ, వట్టికూటి వెంకటేశ్వరరావు, నామాన పరమేశ్వరరావు, నాదెళ్ళ శ్రీరామ్, ఆళ్ల హరిబాబు, కేవీకే రంగారావు, కరుటూరి సతీష్, కంటిపూడి శ్రీనివాసరావు, గోపీ, కాకర్ల బ్రహ్మాజి పాల్గొన్నారు. చిడిపిలో జిల్లా సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు పాలడుగుల లక్ష్మణరావు ఆధ్వర్యంలో రామోజీరావు మృతికి నివాళులర్పించారు.

గోపాలపురం: గోపాలపురం టీడీపీ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటం వద్ద టీడీపీ, జనసేన శ్రేణులు జ్యేష్ట శ్రీధర్ ఆధ్వర్యంలో టీడీపీ మండలాధ్యక్షుడు రొంగలి సత్యనారాయణ సంతాపం తెలిపారు. ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటం వద్ద సంతాపం వ్యక్తం చేశారు.

నిడదవోలు: నిడదవోలులోని టీడీపీ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు పూలమాలలతో నివాళులర్పించారు. పత్రికా రంగంలో రామోజీరావు ఒక దిక్సూచీ అని, ఆయన మృతి అన్నిరంగాలకు తీరని లోటన్నారు. కార్యక్రమంలో కొమ్మిన వెంకటేశ్వరరావు, తిరుపతి సత్యనారాయణ, బుగ్గే శివరామకృష్ణ శాస్త్రీ, షాజహన్, సింహాద్రి రామకృష్ణ పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: మండలంలోని తాడిపర్రులో టీడీపీ నాయకులు, రైతులు రామోజీరావు ఫ్లెక్సీని ఏర్పాటు చేసి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు, గారపాటి సత్యనారాయణ, కరుటూరి వెంకట చౌదరి, గెల్లి సూర్యనారాయణ పాల్గొన్నారు. కాగా చివటం గ్రామానికి చెందిన కరుటూరి ఇంద్రయ్య తణుకులో 16 ఏళ్ల పాటు ఈనాడు పేపరు పంపిణీదారుడుగా ఉన్న సమయంలో పేపరు సర్క్యులేషన్ పెంచడంలోను, ప్రకటనలు సేకరించడంలోను ప్రతిభ కనపర్చినందుకుగాను పలుసార్లు రామోజీరావు చేతుల మీదుగా అవార్డులు అందుకున్నట్టు ఇంద్రయ్య తెలిపారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు.

తాళ్లపూడి: సమాజంలో మార్పు కోసం అక్షరమే ఆయుధంగా పత్రికతో పాటు అనేక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులకు కారణమైన మహోన్నతమైన వ్యక్తి రామోజీరావు అని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ప్రవేద్‌కుమార్ అన్నారు. ఆయన మృతి పత్రికా రంగానికి తీరని లోటని నివాళులర్పించారు. కార్యక్రమంలో కన్విసర్ అప్పన రాజా, బ్రహ్మానందం, శ్రీనివాస్ చంద్రధరగుప్త, సత్యన్నారాయణ, గోపాలకృష్ణ, కోటేశ్వరరావు పాల్గొన్నారు. గజ్జరంలో టీడీపీ నాయకులు గన్నిన సత్తిబాబు ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

దేవరపల్లి: మండలంలోని గౌరీపట్నంలో టీడీపీ నాయకుడు కొరారు ధ్రువకాంత్ ఇంటి వద్ద రామోజీరావు మృతికి సంతాపం తెలుపుతూ ఆయన చిత్రపటానికి మండలాధ్యక్షుడు అంబ్రూ అనీల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామోజీరావు మృతి పత్రికా రంగానికి, సినీ రంగానికి తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో కరుటూరి ధనుంజయుడు, గన్నమని హరికృష్ణ, పెనుమత్స సుబ్బరాజు, నూతంగి దొరబాబు, కంటిపూడి సుబ్బారావు పాల్గొన్నారు.



ఉండ్రాజవరం: తాడిపర్రులో నివాళులర్పిస్తున్న టీడీపీ శ్రేణులు



తాళ్లపూడిలో నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు



దేవరపల్లి: గౌరీపట్నంలో నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

తెలుగు ప్రజలకు తీరని లోటు : వనిత

దేవరపల్లి, జూన్ 8: ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతి తెలుగు ప్రజలకు తీరనిలోటని మాజీ హోంమంత్రి తానేటి వనిత అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ రామోజీరావు అటు పత్రిక, మీడియా రంగాలతో పాటు సినీ రంగానికి చేసిన సేవలు, తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు ఎప్పటి మరువలేనివన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. రామోజీరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వనిత తెలిపారు.

కెనాల్ రోడ్డుకు సత్వర మరమ్మతులు చేపడతాం

» ఆర్అండ్‌బీ అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే విజేత నల్లమిల్లి



అనపర్తిలో ఆర్‌అండ్‌బీ అధికారులతో సమీక్షిస్తున్న నల్లమిల్లి

అనపర్తి, జూన్ 8: సామర్లకోట వేమగిరి కెనాల్ రోడ్డులో ప్రయాణికుల ఇబ్బందులను తొలగించేందుకు సత్వర మరమ్మతులు చేపడతామని ఎమ్మెల్యే విజేత నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న ప్రధాన రోడ్ల స్థితిగతులపై శనివారం ఆర్అండ్‌బీ అధికారులతో అనపర్తి పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కెనాల్ రోడ్డుతోపాటు రంగంపేట-సింగంపల్లి రోడ్డు మరమ్మతులకు ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నల్లమిల్లి మాట్లాడుతూ కెనాల్ రోడ్డు నిర్మాణానికి సుమారుగా రూ.600 కోట్ల నిధులు అవసరమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కృషి, ఎంపీ పురందేశ్వరి సహకారంతో రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ఇదిలా ఉండగా అనపర్తి పంచాయతీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడారు. సర్పంచ్ వారా కుమారి దళిత మహిళని చిన్న చూపు చూసినా, గౌరవ మర్యాదలు ఇవ్వకున్నా ఉపేక్షించేది లేదన్నారు. సర్పంచ్‌ను తన కుర్చీలో కాకుండా వేరే గదిలో కుర్చీ వేయడం, ఆమె స్థానంలో నాయకులు కూర్చుని అజమాయిషీ చేయడం ఇక చెల్లదన్నారు. బయటి వ్యక్తుల ప్రమేయానికి కాలం చెల్లిందని ఇప్పటి వరకు పంచాయతీలో జరిగిన అక్రమాలను వెలికితీస్తామని హెచ్చరించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ వారా కుమారి, నాయకులు తమలంపూడి సుధాకరరెడ్డి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, సత్తి దేవదానరెడ్డి, భాసి, మల్లిడి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన రామవరం వైసీపీ సర్పంచ్

మండలంలోని రామవరం వైసీపీ సర్పంచ్ గిరిడా గంగాభవాని, రాజు దంపతులు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. వారితోపాటు ఇద్దరు వార్డు మెంబర్లు సహా యాభై కుటుంబాల వారు బీజేపీలో చేరారు. వీరందరికీ రామకృష్ణారెడ్డి జెండాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామాభివృద్ధిలో పంచాయతీ పాలకవర్గానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో తేనెల శ్రీనివాస్, చింతా సురేష్‌రెడ్డి నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

రామకృష్ణారెడ్డిని కలిసిన నాయకులు

బిక్కవోలు/రంగంపేట, జూన్ 8: ఎమ్మెల్యే విజేత రామకృష్ణారెడ్డిని రామకృష్ణారెడ్డిని శనివారం ఎస్టీయూ బిక్కవోలు మండల నాయకులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. భామిరెడ్డి, ఈశ్వరరెడ్డి, లక్ష్మీనారాయణ, సురేంద్రకుమార్, దుర్గారావు, సుబ్బారావు, బుల్లబ్బాయి, జెఎస్. ప్రసాద్ తదితరులున్నారు. అలాగే బిక్కవోలు ఎస్ఐ పి.బుజ్జిబాబు, ఇళ్లపల్లి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పప్పు శ్రీనివాసరెడ్డి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. అలాగే రంగంపేట మండలం సుభద్రంపేట తదితర గ్రామాల టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు రామవరం వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. పూలమాలలతో సత్కరించారు. అలాగే మండలంలోని పోలీసు, రెవెన్యూ అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రేషన్ వాహనంపై జగన్ బొమ్మా!

చించేసిన కృష్ణుడిపాలెం గ్రామస్థులు



గోకవరం, జూన్ 8: వైసీపీ ప్రభుత్వాన్నే కాదు, జగన్ బొమ్మ కనిపించినా ప్రజలు చీత్కరించుకుంటున్నారు. ఐదేళ్లు భరించిన జగన్‌ను ఇంక భరించలేమంటూ బహిరంగంగానే విమర్శలకు దిగుతున్నారు. ఆయన జ్ఞాపకాలు కూడా వద్దంటున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రోజులు గడుస్తున్నప్పటికీ మాజీ సీఎం జగన్ బొమ్మ ఉన్న రేషన్ వాహనంలో ఇంకనూ సరుకులు ఇవ్వడమేమిటని ప్రజలు తిరగబడ్డ సంఘటన గోకవరం మండలం కృష్ణునిపాలెంలో శనివారం జరిగింది. గ్రామంలోని ఎస్సీ పేటలో రేషన్ ఇచ్చేందుకు ఎండీయూ వాహనం వెళ్లింది. దీంతో వినియోగదారులు వాహనం చుట్టూ మూగారు. వాహనంపై మాజీ సీఎం జగన్ బొమ్మను చూసి ఛీదరించుకున్నారు. వెంటనే చేతులతో చించేసారు. ఇంకా వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉందనే భ్రమలో స్థానిక అధికారులు ఉన్నారా అంటూ మండిపడ్డారు. పబ్లిసిటీ పిచ్చితో కోట్లాది రూపాయలను జగన్ వృథా చేసారని ఇంక ఆ పప్పులు ఉడకవంటూ హెచ్చరించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పందలపాక హైస్కూల్ 2000–2001 బ్యాచ్ విద్యార్థులు

బిక్కవోలు, జూన్ 8: పందలపాక ఉన్నత పాఠశాలలో 2000-2001 విద్యా సంవత్సరంలో చదుకున్న విద్యార్థులు శుక్రవారం రాత్రి పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ పాఠశాలలో చదువుకుని దేశ, విదేశాల్లో స్థిరపడిన వారంతా తమ ఉన్నతికి కారణమైన ఆనాటి గురువులను సత్కరించుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి అల్లరి చేష్టలను, మధురానుభూతులను గుర్తు చేసుకున్నారు. ఆనందంగా గడిపారు. అనంతరం పాఠశాల హెచ్‌ఎం చిర్ల శ్రీనివాసరెడ్డి, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కోనాల సత్తిరాజులతో కలసి సహపంక్తి భోజనాలు చేశారు.

వెంకన్నను దర్శించిన ఎమ్మెల్యే విజేత వేగుళ్ల



అనపర్తి, జూన్ 8: సార్వత్రిక ఎన్నికల్లో నాలుగో సారి మండపేట ఎమ్మెల్యేగా విజయం సాధించిన వేగుళ్ల జోగేశ్వరరావు శనివారం అనపర్తి కెనాల్ రోడ్డులోని వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కు చెల్లించుకున్నారు. ఎన్నికల ముందు స్వామిని దర్శించుకున్న ఆయన విజయం సాధిస్తే స్వామిని దర్శించుకుంటానన్న మొక్కును ఆయన చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వేగుళ్లకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట నల్లమిల్లి వీర్రెడ్డి తదితరులున్నారు.

మొక్కు తీర్చుకున్న కూటమి నాయకులు

రంగంపేట, జూన్ 8: సార్వత్రిక ఎన్నికల్లో అనపర్తి ఎమ్మెల్యేగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విజయం సాధిస్తే మండలంలోని కొత్తవీరంపాలెం నుంచి బలభద్రపురం వేంకటేశ్వరస్వామి గుడికి కాలినడకన దర్శనానికి వస్తామని టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు మొక్కుకున్నారు. రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో శనివారం 200 మంది కాలినడకన బలభద్రపురం వెళ్లి మొక్కు తీర్చుకున్నారు. గుడికి రామకృష్ణారెడ్డి సతీమణి మహాలక్ష్మీ, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ల గోవింద్ తదితరులు వచ్చారు.

సినిమా గైడ్

కొవ్వూరు	
యువరాజ్‌మాల్ వై.స్క్రీన్1	లవ్ మీ
వై.స్క్రీన్2	గంగం గణేశా
దేవిశ్రీ(గాయత్రి)	భజే వాయువేగం
అనన్య	గ్యాంగ్ ఆఫ్ గోదావరి
నిడదవోలు	
వీ మ్యాక్స్	గ్యాంగ్ ఆఫ్ గోదావరి
రాధాకృష్ణ	భజే వాయువేగం
శ్రీగణపతి	మనమే
దేవరపల్లి	
శ్రీరామ్ సినీ మ్యాక్స్	మనమే
శ్రీరామ్ సినీ మ్యాక్స్	మనమే
నల్లజర్ల	
శ్రీలక్ష్మి మల్టీప్లెక్స్ స్క్రీన్1	గంగం గణేశా
స్క్రీన్ 2	---
శ్రీనివాస	---